


# ధాన్యం కొనుగోళ్లపైనే పూర్తి దృష్టి పెట్టండి

**అధికారులకు కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశం ... అకాల వర్షా ల నేపథ్యంలో ధాన్యం సేకరణపై మంత్రుల అత్యవసర సమీక్ష..**



**జగిత్యాలప్రతినిధి, మే4(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కురుస్తున్న అకాల వర్షాల నేపథ్యంలో రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు మరియు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వారు ధాన్యం సేకరణపై కీలక సూచనలు చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని టార్పాలిన్ కవర్లు, గన్నీ బ్యాగులు, ప్యాడీ క్లీనర్లు సిద్ధంగా ఉంచాలి. ధాన్యం తడవకుండా జాగ్రత్త వహించాలి. మిల్లుల వద్ద అన్ లోడింగ్ సమస్యలు లేకుండా చూడాలని, లారీల కొరత రాకుండా రవాణా శాఖ సమన్వయం చేసుకోవాలని మంత్రులు సూచించారు.

2



# జీవన్ రెడ్డి గొంతుక.. బీఆర్ఎస్ గొంతుకగా మారిపోయింది

## ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్, మే4 (ప్రజాజ్యోతి):** జగిత్యాల మోతే రోడ్డులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంయుక్తంగా మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లపై విపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీరుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ..**

ప్రశ్నించే గొంతుక.. బీఆర్ఎస్ గొంతుకైంది దశాబ్ద కాలం పాటు బీఆర్ఎస్ అవినీతి పాలనపై విమర్శలు చేసిన మొదటి వ్యక్తి జీవన్ రెడ్డి అని, ఇప్పుడు ఆయన అదే బీఆర్ఎస్ పక్షాన చేరి కొడిమ్యాలలో ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

2

# నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకం

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

భూసార పరీక్షలు చేయించాలి★సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేయాలి



**తంగళ్ళపల్లి మే 4 (ప్రజా జ్యోతి)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక* కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా నేలల సంరక్షణ.. ఎరువుల యాజమాన్యం.. ప్రకృతి వ్యవసాయం, సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాగులో నేలల సంరక్షణ..ఎరువుల వినియోగం కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. *ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక* కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపించారు. *నేలల సంరక్షణ* పై ప్రతిజ్ఞ చేశారు. సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు సాగులో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం,

2

# దేశ విభజన వాదులకు గుణపాఠమిది

**బెంగాల్‌లో అక్రమ చొరబాటుదారులకు ప్రజల గట్టి సమాధానం.. కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ బ్యూరో, మే 4( ప్రజాజ్యోతి )**

ఉత్తరాది, దక్షిణాది అంటూ దేశాన్ని విభజించే రాజకీయాలకు ప్రజలు ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతోందంటూ వ్యాఖ్యలు చేసిన తమిళనాడు సీఎం స్టాలిన్ తో పాటు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని వ్యాఖ్యానించారు.పీఎంజే జువెలర్స్ ఘటన బాధితుల పరామర్శకరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావుతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లోని వెంకటాద్రి, రేనే ఆసుపత్రులను సందర్శించారు. పీఎంజే జువెలర్స్ దోపిడీ ఘటనలో గాయపడిన బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు ప్రాణాపాయం లేదని వైద్యులు వెల్లడించినట్లుతెలిపారు.మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, “జువెలరీ షాపు ఘటన దారుణమైనది. సేల్స్ మేనేజర్‌కు బుల్లెట్ తగిలింది. వెంటనే సర్జరీ చేయడంతో ప్రాణాపాయం తప్పింది. మరో బాధితుడు మధుకర్ చికిత్స పొందుతున్నారు” అని తెలిపారు.ఈ ఘటనపై డీజీపీతో మాట్లాడినట్లు పేర్కొన్న ఆయన, హైదరాబాద్ నుంచి ప్రత్యేక బృందాలు వచ్చాయని, నిందితులను త్వరలో పట్టుకుంటామని పోలీసులు చెబుతున్నారని అన్నారు. అయితే ఘటనను పరిశీలిస్తే భద్రతా వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పీఎంజే దోపిడీ ఘటనకు తమకు సంబంధం లేదని స్పష్టం చేసిన బండి సంజయ్, “దొంగలు మంత్రి ఇల్లు ఉందా? ఎమ్మెల్యే ఇల్లు ఉందా? అని చూసుకుని వస్తారా? ఘటన జరిగిన ప్రాంతంలో జిల్లా కోర్టు కూడా ఉంది. అంత మాత్రాన కోర్టుకు బాధ్యత వేస్తామా?” అని ప్రశ్నించారు.ఈ ఘటనకు బాధ్యత వహించి నేను రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేయడం హాస్యాస్పదం. శాంతి భద్రతల అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. అది కూడా తెలియని వాళ్లను ఎమ్మెల్యేలుగా ఎన్నుకున్న ప్రజలు ఆలోచించుకోవాలి” అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు.

2

# విధులకు గైర్హాజరైన రికార్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి, ప్రతినిధి మే-04 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తూ *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీ కె. చిరంజీవి విధులకు గైర్హాజరు కావడంతో పాటు, ఫోన్ కాల్స్‌కు స్పందించకపోవడం, వివరణ కోరుతూ జారీ చేసిన మెమోలను స్వీకరించకపోవడం గమనార్హమని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంపై కమాన్‌పూర్ తహసీల్దార్ నివేదిక అందడంతో, సంబంధిత ఉద్యోగిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు.అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, శాఖాపరమైన విచారణ చేపట్టనున్న నేపథ్యంలో, ఎ.పి. సివిల్ సర్వీసెస్ (సీసీఏ) నిబంధనల ప్రకారం శ్రీ కె. చిరంజీవిని సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు.సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుండి అమల్లో ఉంటాయని, విచారణ పూర్తయ్యే వరకు కొనసాగుతాయని తెలిపారు. సస్పెన్షన్ కాలంలో సంబంధిత ఉద్యోగి ముందస్తు అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్స్‌ను వీడరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపైనే పూర్తి దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, షేడ్ నెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ..మే నెల అంతా ధాన్యం కొనుగోళ్లపైనే ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ల కొరత లేకుండా చూడాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అదనపు కలెక్టర్ బి.ఎస్. లత మరియు ఇతర పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి గొంతుక.. బీఆర్ఎస్ గొంతుకగా మారిపోయింది

రైతు పక్షపాతి కాంగ్రెస ్బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వ్యవసాయానికి రూ. 2.68 లక్షల కోట్లు ఖర్చు చేస్తే, కాంగ్రెస్ కేవలం రెండేళ్లలో రూ. 1.52 లక్షల కోట్లు వెచ్చించిందని గణాంకాలతో వివరించారు. ఒకే దఫాలో రూ. 21,000 కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని, ఇందులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు కూడా లబ్ధి పొందారని గుర్తు చేశారు.కొండగట్టు సవాల్ గత ప్రభుత్వంలో క్వింటాల్‌కు 5 నుండి 10 కేజీల ధాన్యం కోత జరగలేదని కొండగట్టు అంజన్న సాక్షిగా ప్రమాణం చేసే దమ్ము బీఆర్ఎస్ నేతలకు ఉందా అని సవాల్ విసిరారు. ఒకవేళ తన ఆరోపణ తప్పని తేలితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐ ద్వారా ధాన్యాన్ని సేకరించడంలో చేస్తున్న జాప్యం వల్ల రైస్ మిల్లుల్లో పాత నిల్వలు అలాగే ఉండిపోయాయని, దీనివల్ల కొత్త ధాన్యం సేకరణకు ఆటంకం కలుగుతోందని మండిపడ్డారు.మొక్కజొన్నకు అదనపు మద్దతు మొక్కజొన్న రైతులకు కేంద్రం కేవలం రూ. 2,400 ఇస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం క్వింటాలుకు మరో రూ. 1,000 అదనంగా భరించి కొనుగోలు చేస్తోందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, మున్సిపల్ చైర్మన ్వాణి శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణరెడ్డి, బండ శంకర్, దామోదర్ రావు, గట్టు సతీష్, అడువాల లక్ష్మణ్, గిరి నాగభూషణం, బాలముకుందం రాములు సురేందర్రావు, మహేష్ కౌన్సిలర్లు సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిన భారీ అగ్ని ప్రమాదం

**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి.** పంట పొలాల్లో వ్యర్థాలు కాలుస్తుండగా ఒక్కసారిగా చెలరేగిన మంటలుగాలి వేగానికి పక్కనే ఉన్న పంట పొలాలకు వేగంగా వి



స్తరించినఅగ్నికీలలుఆందోళనకు గురైన రైతులు మంటలను అదుపు చేసేందుకు స్థానికుల తీవ్ర ప్రయత్నంసమాచారం అం దిన వెంటనే రంగంలోకి దిగి మం టలను ఆర్పివేసిన ఫైర్ సిబ్బందిసమయానికి ఫైర్ ఇంజన్ రావ డంతో తప్పిన నష్టం ఊపిరి పీ ల్చుకున్న రైతులు.

# నేలల సంరక్షణ.. ఎరువుల వినియోగం కీలకం

(మొదటి పేజీ తరువాయి)



దిగుబడి, సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వ బోనస్ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులను సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన *ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక* కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన ్12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు,మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు,చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు.*

**అరైవ్.. అలైవ్***

కింద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. మూడేండ్ల వయసు అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ సమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. పోషకాహారం, ఇతర సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు. ఈ నెల 04 వ తేదీ నుంచి 09 వ తేదీ వరకు *రైతు వారోత్సవాలు* నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలలు అన్ని ఒకే పోషకాలతో ఉండవని పేర్కొన్నారు. దానికి అనుగుణంగా నేలలో ఏ పంట వేయాలి.. ఏ ఏ ఎరువులు,పురుగు మందులు ఎంత మోతాదులో వినియోగించాలో తెలుస్తుందని వెల్లడించారు. ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడటంతో నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ఇష్టారీతిన ఎరువులు,పురుగు మందులు వాడిన పంట ఉత్పత్తుల వినియోగంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు కచ్చితంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగు చేయాలని సూచించారు.

***సన్నవడ్లు సాగు చేయాలి***

రేషన్ దుకాణాలు,రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అందరూ సన్న బియ్యం వినియోగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు సాగు చేసే రైతులకు బోనస్ అందిస్తుందని వివరించారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించారని గుర్తు చేశారు. రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం,జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్,డీపీఓ షర్ఫుద్దీన్, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు,వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ విభజన వాదులకు గుణపాఠమిది

(మొదటి పేజీ తరువాయి)



కాంగ్రెస్ ముక్త్ భారత్ లక్ష్యం త్వరలోనే నెరవేరుతుంది. దేశవ్యాప్తంగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ఏర్పడతాయి" అని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించిన బండి సంజయ్, "రేవంత్ రెడ్డి ఎక్కడ ఎన్నికల ప్రచారానికి వెళ్లినా అక్కడ కాంగ్రెస్ ఓడిపోతోందని వ్యాఖ్యానించారు. గతంలో హర్యానా, బీహార్, ఢిల్లీ రాష్ట్రాల్లో ప్రచారం చేస్తే కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు . ఇప్పుడు తమిళనాడు, బెంగాల్‌లో కూడా అదే జరిగిందని పేర్కొన్నారు.బెంగాల్ ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ, "బీజేపీ కార్యకర్తల త్యాగాలు, పోరాటాల వల్లే అక్కడ విజయం సాధ్యమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా చొరబడి ఓటు హక్కు పొందిన వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తే తప్పేంటి?" అని ప్రశ్నించారు. "దేశాన్ని అస్థిరపర్చే అక్రమ చొరబాటుదారులకు ఓటు హక్కు ఎందుకివ్వాలి? బెంగాల్ ప్రజలు టీఎంసీకి చెంప చెళ్లుమన్పించేలా తీర్పునిచ్చారు" అని బండి సంజయ్ అన్నారు.

**కరీంనగర్‌లో బి జె పి శ్రేణుల సంబరాలు**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అద్భుతమైన, తిరుగులేని విజయాన్ని నమోదు చేయడంతో కరీంనగర్ నగరంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని పురస్కరించుకుని, కరీంనగర్ నగరంలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గారి కార్యాలయంలో భారీ ఎత్తున విజయ వేడుకలు నిర్వహించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితో పాటు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్ , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు,కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

* కార్యాలయ పరిసరాల్లో బీజేపీ శ్రేణులు భారీగా టపాసులు కాల్చి తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఆకాశం రంగురంగుల వెలుగులతో నిండిపోగా, కార్యకర్తల నినాదాలతో కరీంనగర్ పురవీధులు మారుమోగాయి. బ్యాండ్ మేళం, డప్పు చప్పుళ్ల మధ్య నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా నృత్యాలు చేశారు.ఈ చారిత్రాత్మక విజయం దేశ రాజకీయాల్లో నూతన అధ్యయనానికి నాంది అని పేర్కొంటూ, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# దొంగల దౌర్జన్యం... పోలీసుల నిర్లక్ష్యం

- **పీఎంజే జ్యువెలర్స్ కాల్పుల ఘటనపై తీవ్ర విమర్శలు**
- **రాత్రి నాకాబంది చేసిన ఋుఉదయమే భారీ దోపిడి!**

**కరీంనగర్ క్రైం,మే 04,ప్రజాజ్యోతి:** కరీంనగర్‌ను కుదిపేసిన పీఎంజే జ్యువెలర్స్ సాయుధ దోపిడి ఘటనపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది,నగరం నడిబొడ్డున, ఉదయం 10 గంటల సమయంలోనే దుండగులు తుపాకులతో బీభత్సం సృష్టించి,సుమారు 11 నిమిషాల పాటు కాల్పులు జరుపుతూ బంగారం దోపిడీకి పాల్పడటం పోలీసు భద్రతపై అనేక అనుమానాలకు తావిస్తోంది.

**నగర భద్రత ఎక్కడ?..**

దొంగతనం జరగడానికి ముందు రోజు రాత్రే నగరంలో నాకాబంది నిర్వహించామని పోలీసులు చెప్పినా మరుసటి రోజే ఇంత భారీ దోపిడీ జరగడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది,నాకాబంది కేవలం పేరుకేనా? లేక నేరగాళ్ల కదలికలను గుర్తించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**ఉదయాన్నే ఇలా అయితే... రాత్రి పరిస్థితి ఏంటి?**

పట్టపగలు,అది కూడా వ్యాపార కేంద్రంగా పేరొందిన ప్రాంతంలో సాయుధ దొంగలు ఎలాంటి భయమూ లేకుండా దాడి చేసి తప్పించుకోవడం పోలీసు వ్యవస్థ పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.ఉదయం 10 గంటలకే ఇలాంటి ఘటన చోటుచేసుకుంటే ,రాత్రివేళ సాధారణ ప్రజల భద్రతకు ఎవరు హామీ ఇస్తారని ఆ ఏరియా పోలీసులపై విమర్శల వెల్లువెత్తుతున్నాయి,ఈ ఘటనలో ఆ ఏరియా పోలీసుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రాల్లో సరైన గస్తీ లేకపోవడం,నిఘా వ్యవస్థ బలహీనంగా ఉండటం,నేరస్తుల కదలికలపై ముందస్తు సమాచారం సేకరించడంలో




విఫలం కావడం వంటి అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి.

**యాజమాన్యం బాధ్యత కూడా ఉందా?**

పోలీసుల నిర్లక్ష్యంతో పాటు, జ్యువెలరీ షోరూమ్ యాజమాన్యం భద్రతా ప్రమాణాలను ఎంతవరకు పాటించిందన్న ప్రశ్న కూడా తలెత్తుతోంది. అత్యాధునిక భద్రతా వ్యవస్థలు,సాయుధ సెక్యూరిటీ,అత్యవసర హెచ్చరిక వ్యవస్థలు పూర్తిస్థాయిలో అమల్లో ఉన్నాయా అన్నది దర్యాప్తులో తేలాల్సి ఉంది.

**ప్రజల్లో భయం...**

పోలీసులపై నమ్మకం దెబ్బతింది,ఈ ఘటనతో వ్యాపార వర్గాలు,నగర ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.కరీంనగర్ వంటి ప్రధాన నగరంలో ఇలాంటి ఘటన జరగడం పోలీసు శాఖ ప్రతిష్టకు గట్టి దెబ్బగా మారింది.

**ప్రజల డిమాండ్...**

ఈ దోపిడీపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.నేరస్తులను వెంటనే పట్టుకుని,నగరంలో భద్రతపై విశ్వాసాన్ని పునరుద్ధరించాలని కోరుతున్నారు.కేవలం నాకాబందులు నిర్వహించడం కాదు,ఫలితాలు చూపించాల్సిన సమయం ఆసన్నమైందని పలువురు కోరుతున్నారు,

# అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం:



**బీర్ పూర్, మే 4, ప్రజా జ్యోతి:** జగిత్యాల నియోజకవర్గ ప్రజల సంక్షేమమే తన ధ్యేయమని, పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో పర్యటించిన ఆయన, గ్రామంలో జరిగిన పలు అభివృద్ధి మరియు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సందడి చేశారు.

**పేదల గృహప్రవేశంలో ఎమ్మెల్యే:**

గ్రామానికి చెందిన తిరుమల గంగవ్వవెంకటేశం దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి సామాన్య కుటుంబంతో కలిసి గృహప్రవేశం చేసిన ఆయన, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కేవలం ప్రారంభించడమే కాకుండా, ఆడపడుచుకు తోడబుట్టిన వాడిలా ఆ కుటుంబానికి చీరను కానుకగా అందించి తన ఆత్మీయతను చాటుకున్నారు.

**మృతుని కుటుంబానికి అండ:**

అనంతరం గ్రామానికి చెందిన గంగాధరి లక్ష్మీనారాయణ అనారోగ్యంతో మరణించగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మీనారాయణ మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ, ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

**క్షతగాత్రులకు పరామర్శ - రాజకీయాలకు అతీతంగా సేవ:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన చిత్రవేణి గూడెం సర్పంచ్ చిక్రం మారుతి, తాళ్ళ ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డిలను వారి స్వగృహాల్లో ఎమ్మెల్యే కలిశారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్న ఆయన, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు. ప్రజల కష్టం ఏదైనా, ఎక్కడైనా తాను ముందుంటానని మరోసారి నిరూపించారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు నారపాక రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు సత్తెమ్మ, హరీష్, సాగర్, రాజ్ కుమార్, తిరుపతి, ఉప సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ రవి, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, అలాగే గ్రామ నాయకులు సుషీన్, సురేందర్, సంతోష్, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయం ముందు రైతుల ధర్నా:

**మేడిపల్లి, మే 4 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలో సోమవారం ఉద్రిక్తత చోటుచేసుకుంది. వరి ధాన్యం కొనుగోలులో తూకం వేసే సమయంలో తీవ్ర అవకతవకలు జరుగుతున్నాయంటూ మేడిపల్లి గ్రామ రైతులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.

**అదనపు తూకంతో శ్రమ దోపిడీ:**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి బస్తాలో 40 కిలోల ధాన్యం మాత్రమే తూకం వేయాల్సి ఉండగా, కొనుగోలు కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా బస్తాకు అదనంగా మరో 3 కిలోల ధాన్యం వేయిస్తున్నారని రైతులు ఆరోపించారు.

**న్యాయం జరిగే వరకు కదిలేది లేదు:**

తమకు వెంటనే న్యాయం చేయాలని, నిబంధనల ప్రకారమే తూకం వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందర భీష్మించుకొని కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు లక్ష్మారెడ్డి, గంగారెడ్డి, శ్యాం, మహేష్, జలంధర్ రెడ్డి, శేఖర్, రవీందర్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



## రైతు వారం కార్యక్రమాలతో సాగు అవగాహన

**కొడిమ్యాల, మే 04, (ప్రజాజ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణలో మే 4 నుంచి 9 వరకు చేపట్టనున్న రైతు వారం కార్యక్రమాలు సోమవారం మండలంలో ప్రారంభమయ్యాయి. పూడూరు, కొడిమ్యాల, నల్లగొండ రైతు వేదికల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, జగిత్యాల శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు మార్గనిర్దేశం చేశారు. మృత్తిక శాస్త్రవేత్త డా. ఎన్. సాయినాథ్ మాట్లాడుతూ యూరియా తదితర ఎరువులను సూచించిన మేరకే వాడాలని సూచించారు. అధిక వినియోగం వల్ల తెగుళ్లు పెరగడంతో పాటు పర్యావరణ కాలుష్యం, ఖర్చులు పెరుగుతాయని హెచ్చరించారు. విత్తన శుద్ధి, పురుగు మందుల వినియోగంపై కూడా సూచనలు ఇచ్చారు. మల్లేశం, ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, శ్రీరాములపల్లి సర్పంచ్ స్వప్న, మాజీ ప్రజాప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'



**బీర్ పూర్, మే 4, ప్రజా జ్యోతి:** రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా బీర్ పూర్ మండలం బీర్‌పూర్ మరియు కండ్లపల్లి రైతు వేదికల్లో 'వ్యవసాయ వారం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖరీఫ్ సీజన్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు.

**నేల ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి:**

మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి మాట్లాడుతూ.. రైతులు మట్టి పరీక్షల ఆధారంగానే ఎరువుల వాడకం చేపట్టాలని సూచించారు. పచ్చిరొట్ట ఎరువుల సాగుతో భూసారాన్ని పెంచుకోవాలని, సమగ్ర పోషక యాజమాన్యంతో ఖర్చులు తగ్గించుకోవాలని కోరారు. సేంద్రియ ఎరువులు మరియు సూక్ష్మ పోషకాల వినియోగం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.

**పర్యావరణ హిత వ్యవసాయం:**

పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గుతుందని, వాయు కాలుష్యం పెరుగుతుందని హెచ్చరించారు. జీవవైవిధ్యానికి నష్టం కలిగించకుండా బాధ్యతగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 'యూరియా బుకింగ్ యాప్' పనితీరుపై రైతులకు ప్రాక్టికల్‌గా వివరించారు.

## వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి



**కొడిమ్యాల, మే 04, (ప్రజాజ్యోతి):** వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండలం పూడూరు గ్రామంలో జాతీయ రహదారిపై రైతులు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వం గతంలో అమలైన రైతు సంక్షేమ పథకాలను విస్మరించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. గంటసేపు రహదారిపై ధర్నా కొనసాగడంతో వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంసెట్ పరీక్షలకు హన్మకొండ వెళ్తున్న విద్యార్థులు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోయారు. అడిషనల్ కలెక్టర్ హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, వివిధ పార్టీల నాయకులు పునుగోటి కృష్ణారావు, పులి వెంకటేష్, బండ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ ఎన్యూమరేషన్‌పై శిక్షణ

**కొడిమ్యాల, మే 4 (ప్రజాజ్యోతి-):** సెన్సస్-2027 కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బ్యాచ్-2 శిక్షణ మండలం పూడూర్ గ్రామంలోని జెడ్పి హైస్కూల్లో నిర్వహించారు. ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లకు మొబైల్ యాప్ ద్వారా డిజిటల్ ఎన్యూమరేషన్ విధానంపై ప్రాక్టికల్, డెమో శిక్షణ ఇచ్చారు. గృహాల వివరాల నమోదు, రియల్‌టైమ్ డేటా ఎంట్రీ, సాంకేతిక సమస్యల పరిష్కారంపై వివరించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ఖచ్చితమైన డేటా సేకరణతో సెన్సస్‌ను విజయవంతం చేయాలని తహసీల్దార్ నరేష్, ఛార్జ్ అధికారి సూచించారు.




## ప్రజా సమస్యల సుడిగుండంలో గొల్లపెల్లి మండలం

**గొల్లపెల్లి మే 04 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లాలోనే అతిపెద్ద మండల కేంద్రమైన గొల్లపెల్లి నేడు అనేక సమస్యలతో అల్లాడుతోంది ఎండలు మండిపోతున్న వేళ అగ్నిప్రమాదాలు జరిగితే ఆదుకునే నాథుడే లేడని స్థానిక సామాజిక కార్యకర్తలు గంగాధర మధుసూదన్ సాతల లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేసార్ ఈ మేరకు జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారుజరిగిపోతోంది వేసవి దృష్ట్యా తక్షణమే ఫైర్ ఇంజన్ గొల్లపెల్లి మండలం లో అందుబాటులో ఉంచాలి పీహెచ్ లో 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అత్యవసర మందులు పంపిణీ చేయాలిని గ్రామ పంచాయితీ పరిధిలోని వాటర్ ట్యాంకర్లను ఎప్పుడూ నీటితో నింపి సిద్ధంగా ఉంచాలి అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రయాణికులు ఎండలో నిలబడలేక ఇబ్బంది పడుతున్నారు వెంటనే బస్సు షెల్టర్ నిర్మించాలి జగిత్యాల ధర్మారం రూట్లో బస్సుల రద్దీ విపరీతంగా ఉంది మహిళల సౌకర్యార్థం అదనపు బస్సు బస్సులను పెంచలని నిరుద్యోగ యువతకు ఉచిత హెవీ డ్రైవింగ్ లైసెన్స్ మరియు డ్రైవింగ్ శిక్షణ అందించి ఆదుకోవాలిని గొల్లపెల్లి ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది తక్షణమే సంబంధిత శాఖల అధికారులు స్పందించి ఈ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ కు ఇచ్చిన వినాతి పత్రంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల వాసులు సిరికొండ తిరుపతి సరసాని అనిల్ రెడ్డి సంగెం కళ్యాణ్ కంటే కీర్తి తదితరులు పాల్గొన్నారు



## ఐదు రాష్ట్రాల ఫలితాల్లో బీజేపీ విజయోత్సవాలు

**రాయికల్, మే 04 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండల కేంద్రంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ మూడు రాష్ట్రాల్లో అఖండ విజయాన్ని సాధించడం, అలాగే పశ్చిమ బెంగాల్‌లో అత్యధిక స్థానాలు దక్కించుకోవడం, తమిళనాడులో ఎన్డీఏ కూటమి కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు ఘనంగా విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ సంబరాలు పాత బస్టాండ్ వరకు కొనసాగాయి. ఇదే విజయపరంపర కొనసాగుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని, రాష్ట్రంలో పార్టీ ఓటు శాతం పెరిగిందని తెలిపారు. ప్రజలు పూర్తి మద్దతు ఇచ్చి వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అధికారాన్ని అందిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. రవీందర్భూమేశ్, సంజీవ్, మహేష్, వట్టిమల్ల శ్రీను, శ్రీనివాస్, సతీష్, నర్సయ్య, పీహెచ్‌సీ చైర్మన్, తిరుపతిసతీష్ సామల, సుమన్, వినోద్,, ఆర్మూరి రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల సమస్యకు తక్షణ పరిష్కారం

**రాయికల్, మే 04 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలంలోని ధావన్ పెల్లి వయా భూపతిపూర్ మార్గంలో బస్సు సౌకర్యం లేక కట్కాపూర్, తాట్లవాయి, కైరిగూడెం, వస్తాపూర్, లింగాపూర్, ధర్మాజిపేట్, ఆలయనాయక్ తండా గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో చర్చించి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు కలిసి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యకు త్వరితగతిన పరిష్కారం చూపినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

## ఉరివేసుకొని బాలిక ఆత్మహత్య



**భీమారం మే 4 ప్రజా జ్యోతి** మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని భీమారం మండలం ఒడ్యాడ్ గ్రామానికి చెందిన నిమ్మల రక్షిత వయస్సు:15 సంవత్సరాలు, విద్యార్థిని ఇటీవల ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో తన తోటి విద్యార్థుల కంటే తక్కువ మార్కులు వచ్చాయని మానసికంగా ఆవేదనకు గురైంది.ఈ క్రమంలో సోమవారం ఉదయం 9 గంటల సమయంలో, ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది .ఈ విషయమై మృతురాలి తల్లి సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి ఎస్సై ఎం శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## కారు బోల్తా,తీవ్ర గాయాలు,?



**ఎండపల్లి, మే 4,ప్రజా జ్యోతి** మండలంలోని రాజారాంపల్లి నుండి జగిత్యాల వెళ్లే దారిలో గుల్ల కోట పల్లె ప్రకృతి వనం సమీపాన మూలమలుపు వద్ద ఘోర ప్రమాదం జరిగింది. గుల్లకోట గ్రామ సమీపంలో ఓ కారు అదుపుతప్పి రోడ్డుపై బోల్తాపడింది. ఈ ఘటనలో పలువురు గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు ఎల్లాపూర్ రాజారాం పల్లి గ్రామానికి చెందిన మామిడిపల్లి రాజయ్య వారి కుటుంబ సభ్యులు సభ్యులతో కలిసి గుల్లకోటకు చెందిన మామిడిపల్లి సుధాకర్ మనుమడు పురుడు కోసం వస్తున్న సమయం లో గుల్లకోట మూలమలుపు వద్ద కారు బోల్తా పడి ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులను స్థానికులు ఆసుపత్రికి తరలించారు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది,



## వర్షాల ముందే ధాన్యం తరలింపు

**రాయికల్, మే 04 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి, మాజీ ఎంపీపీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. కేంద్రం ప్రారంభించిన అనంతరం సర్పంచ్ పడాల పూర్ణిమ తిరుపతి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గన్నె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, కొనుగోలు చేసిన వడ్లను వెంటనే కేంద్రాల నుండి తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే వర్షాకాలం మొదలయ్యేలోపే ధాన్యాన్ని కేంద్రాల నుండి పూర్తిగా తరలించి రైతులకు నష్టం కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ సుజాత, కట్కాపూర్ సీఈఓ సుజాత, గ్రామ సైమక్య సంఘం అధ్యక్షురాలు ఆకుల లావణ్య, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పెండల రాజేందర్, వార్డు సభ్యులు దావనపల్లి రాజులు, నాయిని రాజేందర్, బట్టు రంజిత్, గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

## నూతన డీడబ్ల్యూఓ భాస్కర్ ని కలిసిన దివ్యాంగ నాయకులు:

**జగిత్యాల టౌన్, మే4 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో నూతనంగా జిల్లా సంక్షేమ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన భాస్కర్ ని సోమవారం జిల్లా దివ్యాంగ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లాలోని దివ్యాంగ కుటుంబాలు ఎదుర్కొంటున్న పలు దీర్ఘకాలిక సమస్యలను డీడబ్ల్యూఓ దృష్టికి తీసుకువెళ్లారు. పెన్షన్లు, ఉపకరణాల పంపిణీ మరియు ఇతర సంక్షేమ పథకాల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను ఆయనకు వివరించారు.దివ్యాంగుల సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని, రాబోయే రోజుల్లో తన పరిధిలోని ప్రతి సమస్యను పరిష్కరించి, దివ్యాంగులకు ప్రభుత్వ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా శారీరక మరియు బధిర దివ్యాంగ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...**



**జగిత్యాల ప్రతినిధి, మే4 (ప్రజాజ్యోతి):**ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందే అర్జీలపై అధికారులు సానుకూలంగా స్పందించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లతో కలిసి ఆయన బాధితుల నుండి వినతులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో ఆశలతో తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తారని పేర్కొన్నారు. సోమవారం నాటి కార్యక్రమంలో మొత్తం 76 ఫిర్యాదులు అందగా, వాటిని వెంటనే సంబంధిత విభాగాలకు బదిలీ చేసి పరిష్కారానికి చొరవ చూపాలని ఆదేశించారు.

**స్వీయ గణనపై అవగాహన:**

అనంతరం 'జనాభా లెక్కల స్వీయ గణన 2027' పై జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ప్రతి ఉన్నతాధికారి తమ కింది స్థాయి సిబ్బంది వరకు అందరూ తప్పనిసరిగా Self Enumeration (స్వీయ గణన) చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్.లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, మరియు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కరీంనగర్ దోపిడీ ఘటన ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం



**జగిత్యాల టౌన్, మే4 (ప్రజాజ్యోతి):** నగరంలోని ప్రముఖ పీఎంజే జ్యూవెలరీ షాపులో పట్టపగలే జరిగిన సాయుధ దోపిడీ ఘటన అత్యంత దారుణమని, ఇది ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యమేనని బీఆర్ఎస్ నాయకులు జగిత్యాల తొలి జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ మండిపడ్డారు.

**శాంతిభద్రతలు ఎక్కడ?**

ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో హోం శాఖను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యవేక్షిస్తున్నప్పటికీ, నేరగాళ్లకు భయం లేకుండా పోయిందని విమర్శించారు. "వ్యాపారస్తులు ప్రభుత్వానికి భారీగా పన్నులు చెల్లిస్తున్నారు, కానీ వారికి కనీస రక్షణ కరువైంది. మాస్కులు కూడా ధరించకుండా, గన్లతో నేరగాళ్లు స్వైరవిహారం చేస్తున్నారంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఎంతలా క్షీణించాయో అర్థమవుతోంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కేంద్ర మంత్రి ఇలాకాలోనే దారుణమా?**

కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇలాకాలోనే ఇలాంటి ఘటన జరగడం, ఇప్పటి వరకు దుండగులను పట్టుకోకపోవడం వారి అసమర్థతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు.

**నాడు స్వేచ్ఛ - నేడు భయం:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు, వ్యాపారులు అత్యంత స్వేచ్ఛగా, భయం లేకుండా ఉండేవారని గుర్తు చేశారు. నాడు నయీమ్ వంటి కరడుగట్టిన నేరస్తులనే అంతం చేసి శాంతిభద్రతలను కాపాడామని, కానీ నేడు దొంగలకు, రౌడీలకు ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చిందని ఆరోపించారు.. వెంకటేశ్వర్ రావు,జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ చెట్పల్లి సుధాకర్ పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**గంభీరావుపేట మే 4 (ప్రజా జ్యోతి);** గంభీరావుపేట మండలం, నర్మాల రైతు వేదిక పరిధిలో సోమవారం రోజున రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు - అన్నదాతల అవగాహన కార్యక్రమం" మరియు "రైతు వారోత్సవం" విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. ఆర్. సతీష్ (అసిస్టెంట్ ప్రొఫెసర్) మరియు డా. ఆర్. సుధా రాణి (టీచింగ్ అసోసియేట్) రైతులకు పంటల సమగ్ర నిర్వహణ, తక్కువ యూరియా వినియోగం, నేల ఆరోగ్యం పరిరక్షణ, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ప్రాధాన్యం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. అదేవిధంగా డా. ఆర్. సుధా రాణి ఆధునిక వ్యవసాయ పద్ధతులైన హైడ్రోపోనిక్స్, ఏరోపోనిక్స్ వంటి సాంకేతిక పద్ధతులపై రైతులకు వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే విధానాలను సవివరంగా వివరించారు.వ్యవసాయ విస్తరణ అధికారి (ఏ ఈ ఓ) బి. సందీప్ వివిధ ప్రభుత్వ పథకాల అమలు విధానం, సబ్సిడీల వివరాలు మరియు రైతులు పొందే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. అలాగే నేల పరీక్ష యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏఎంసి చైర్మెన్ కె. విజయలక్ష్మి శాస్త్రవేత్తలు సూచించిన పద్ధతులను రైతులుఅనుసరించాలని, .క్లస్టర్ పరిధి లో గల వివిధ గ్రామల సర్పంచులు , ఉప సర్పంచులు , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొని రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించేందుకు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలని కోరారు.విద్యార్థులు జాన్ విశాల్ రాజు మరియు ఎం.డి. రిజ్వాన్ ఇబ్రహీం రైతుల్లో అవగాహన పెంచడంలో మరియు శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులనుప్రోత్సహించడంలో ముఖ్య పాత్ర పోషించినట్లు నిర్వాహకులు తెలిపారు.



## ఉపముఖ్యమంత్రి,మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**గంభీరావుపేట మే 4 (ప్రజా జ్యోతి)** గంభీరవుపేట మండలంలో మంగళవారం రోజున ఉపముఖ్యమంత్రి,మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలో ఏర్పాట్లను, హెలిప్యాడ్ ను ఎస్పీ మహేష్ బిగితే సోమవారం రోజున స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి,అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకుసూచించారు.ఎస్పీవెంటడిఎస్పీనాగేంద్రచారి,ఎల్లారెడ్డిపేట సి.ఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సి.ఐ రవి, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, ఎస్.ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రైతు వారోత్సవం



**గంగాధర మే 04: (ప్రజా జ్యోతి):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం గంగాధర మండలంలోని గంగాధర, కురిక్యల, గర్ష కుర్తి, బూరుగుపల్లి, వెంకటయ్యపల్లి గ్రామాల్లోని రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గంగాధర రైతు వేదికలో వ్యవసాయాధికారి రాచకొండ శ్రీనివాస్ నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు, రమ్య , గోపీచంద్, వెంకట్, సౌమ్య, వంశీధర్ గౌడ్ లు, సర్పంచ్లు, ప్రజా ప్రతినిధులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మే 5న ఉద్యాన రైతు దినోత్సవం



**చొప్పదండి, మే 4 ( ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన రైతు వారోత్సవాలలో భాగంగా తెలంగాణ ఉద్యాన శాఖ మే 5 న ఉద్యాన రైతు దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చొప్పదండి డివిజన్ ఉద్యాన అధికారి రోహిత్ తెలిపారు. కార్యక్రమం ను వినూత్నంగా రైతులకు ఉపయోగ పడే విధంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని రామడుగు, చొప్పదండి, గంగాధర మండలాల నుండి ప్రజా ప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి హాజరు అయ్యే ఉద్యాన రైతులకు ఉచితంగా 20 గుంటల వరకు సీడ్ కిట్ ఇస్తామని తెలిపారు.ఉద్యాన శాఖ పథకాలు, పంట మార్పిడి , ఆయిల్ పామ్ సాగు అవశ్యకత గురించి అవగాహన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు.

# గంరావుపేట్ మండలంలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన



**గంభీరావుపేట మే 4 (ప్రజా జ్యోతి);** గంబిరావుపేట మండలం కేంద్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణం కోసం భూమి పూజ చేయడానికి రేపు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు రానున్నట్లు రాజన్న సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ తెలిపారు. వారితోపాటు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సోమవారం గంబిరావుపేట మండల కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కట్కం మృత్యుంజయం తోటలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. గంభీరావుపేట మండల కేంద్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ స్థాపించడంతో స్థానికులకు ఉపాధి కలుగుతుందని చెప్పారు. భూమి పూజ కార్యక్రమం అనంతరం రైతులతో సమావేశం నిర్వహిస్థారణి తెలిపారు. తదనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్ కె సాహెబ్, ప్రధాన కార్యదర్శి వంగ గిరిధర్ రెడ్డి, వేముల దామోదర్, వైస్ ప్రెసిడెంట్ దత్తాద్రి గౌడ్, సీనియర్ నాయకులు మల్లుగారి నర్సగౌడ్, పర్ష హన్మండ్లు, తిరుపతి గౌడ్, అక్కపల్లి బాలయ్య, లక్ష్మీరాజం గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, రాజవీర్, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ పాకెట్స్

**తంగళ్ళపల్లి మే 4 (ప్రజా జ్యోతి)**తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఫిషరీస్ ప్రధాన కార్యదర్శి చెన్నమనేని ప్రశాంత్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది కూలీలకు చల్ల ప్యాకెట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వీరి వెంట వార్డ్ మెంబెర్ కదారి ప్రతాపరెడ్డి మరియు గుంటి శ్రీనివాస్,బండి రాజు,దుబ్బాక శ్రీనివాస్,గంగాధర బాలకిషన్,పన్యాల దుర్గారెడ్డి,దాసరి నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య,గణప లావణ్య,గణప సబిత,తంగళ్ళపల్లి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ ఆలయ వార్షికోత్సవానికి ఆహ్వానం



**పెద్దపల్లి ప్రతినిధి మే 5 ప్రజా జ్యోతి;** ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి శాసనసభ్యులు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని, ఎల్లమ్మ చెరువు సమీపమున, మినీ ట్యాంక్ బ్యాండ్, శ్రీ కట్టమసమ్మ తల్లి, తేదీ.07052026 గురువారం రోజున ద్వితీయ వార్షికోత్సవ మహోత్సవం, శుభ కార్యక్రమానికి, రావలసినదిగా ప్రభుత్వ విప్ గౌరవ శ్రీ. చింతకుంట విజయ రమణారావు, పెద్దపల్లి శాసనసభ్యులు గారికి, ఆహ్వాన పత్రిక, ఆలయ సభ్యులు అందజేయడం జరిగినది. అమ్మవారికి, పట్టు వస్త్రాలు, పండ్లు పువ్వులు, చింతకుంట విజయ రమణారావు చేతుల మీద అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, బొడ్డుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్, దొడ్డుపల్లి జగదీష్, ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్, బూతగడ్డ సంపత్, రజక సంఘం పట్టణ అధ్యక్షులు, బొడ్డుపల్లి రామ్మూర్తి, ఆలయ కమిటీ సభ్యులు, ముక్కెర రాజేశం తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలు రాక అంగన్వాడీ టీచర్ల వెతలు

**చొప్పదండి, మే 4 ( ప్రజాజ్యోతి):**చొప్పదండి మండలంలోని అంగన్వాడీ టీచర్లు, సహాయకులు గత రెండు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. నెలకు రు.13,000 కనీస వేతనం మాత్రమే పొందుతున్న తమకు అది కూడా సకాలంలో రాకపోవడంతో జీవనోపాధి ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి టీచర్లు చొప్పదండి పట్టణం, మండలంలోని గ్రామాలలో కూడా బాలల పోషణ, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిరక్షణ, ప్రీస్కూల్ విద్య వంటి కీలక సేవలు అందిస్తున్నారు. జీతాల ఆలస్యం కారణంగా ఇళ్ల అద్దెలు, పిల్లల విద్య ఖర్చులు, రోజు వారి అవసరాలు తీర్చుకోవడం కష్టమవుతుందని వాపోయారు." ఇంత తక్కువ జీతంతోనే బతుకుతున్నాం. అది కూడా రెండు నెలలుగా రాకపోవడం వల్ల అప్పుల పాలు అవుతున్నాం" అని పలువురు అంగన్వాడీ టీచర్లు "ప్రజాజ్యోతి" తో తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ఇప్పటికైనా వెంటనే బకాయి జీతాలు విడుదల చేయాలని, భవిష్యత్తులో సకాలంలో చెల్లింపులు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## ఆవునూరులో ఉపాధి హామీ పనులకు శ్రీకారం



**ముస్తాబాద్, మే 4 ( ప్రజా జ్యోతి ):** జాతీయ ఉపాధి హామీ "వికసిత భారత్—రోజ్గార్ మరియు ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ)" కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు ఆవునూర్ గ్రామంలో ఎంఐ ట్యాంక్ పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ నక్కాదాసరి రవీందర్, ఉప సర్పంచ్ నక్కల రాజు, మాజీ ఎంపీటీసీ సొల్ల లలిత చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఎంఐ ట్యాంక్ పనులు పూర్తయిన తర్వాత వ్యవసాయానికి అవసరమైన నీటి నిల్వలు పెరిగి, రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. అలాగే ఈ పనుల ద్వారా స్థానిక కార్మికులకు ఉపాధి లభించి, వారి జీవనోపాధి మెరుగుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కార్మికులు, యువకులు మరియు స్థానిక నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఆవునూరులో ఉపాధి హామీ పనులకు శ్రీకారం

**తంగళ్ళపల్లి మే 4 (ప్రజా జ్యోతి)**తంగళ్ళపల్లి మండలం సారంపెల్లి,లక్ష్మీపూర్,గోపాల్ రావు పల్లె గ్రామంలలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జెకె టోని మరియు మండల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ చేతుల మీదుగా నూతన గృహాలను ప్రారంభించారు. లబ్ధిదారులు గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన నాయకులందరినీ ఆహ్వానించి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి అందించిన కానుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రవీణ్ జెకె టోని,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్ చేతుల మీదుగా అందించారు. లబ్ధిదారులు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను వినియోగించుకోవాలి: గణేశ్




**సుల్తానాబాద్, మే 4: (ప్రజా జ్యోతి)** ప్రతి కార్మికుడు తన హక్కులను కాపాడుకోవడానికి కార్మిక చట్టాలను తప్పనిసరిగా వినియోగించుకోవాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ పేర్కొన్నారు.మేడే వారోత్సవాల సందర్భంగా సోమవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులతో పాటు ఇతర రంగాలకు చెందిన కార్మికులు తప్పనిసరిగా కార్మిక గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని సూచించారు.

ఈ గుర్తింపు కార్డుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అందించే బీమా సౌకర్యాలు మరియు ఇతర ప్రయోజనాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న న్యాయవాదులు కార్మిక చట్టాల ప్రాముఖ్యత, కార్మికుల హక్కులు, సంక్షేమ పథకాలపై వివరణ ఇచ్చారు.

అనంతరం ఒక సీనియర్ కార్మికుడిని జడ్జి శాలువాతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోద్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, న్యాయవాదులు పబ్బతి లక్ష్మి కాంతారెడ్డి, టీకే సత్యనారాయణ, కోడాం అజయ్, సామల రాజేంద్ర ప్రసాద్, చీకటి సంతోష్, వడ్లకొండ రవికిరణ్, వేముల స్నేహ, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## రైతు వేదికల్లో రైతు వారోత్సవ సమావేశాలు

**చొప్పదండి, మే 4 (ప్రజాజ్యోతి):** చొప్పదండి ,రుక్మాపూర్, వెదురు గట్ట, గుమ్లాపూర్, ఆర్నకొండ రైతు వేదికలలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ రైతు వారోత్సవం సమావేశాలు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య జ్యోత్స్న, సంపత్ రాజశేఖర్, సాయి ప్రసన్న , కవిత రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ లో భాగంగా మట్టి నమూనాల సేకరణ ,మట్టి పరీక్ష ఫలితాల పై అవగాహన కల్పించారు.సాయిల్ హెల్త్ కార్డులు పంపిణీ , సమగ్ర ఎరువుల యాజమాన్యం, రైతు నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొలిమికుంట గ్రామ సర్పంచులు చొక్కాల తిరుపతి, వెదురుగట్ట సర్పంచ్ పెంచాల శ్రీనివాస్, రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ కర్రె ప్రేమలత, గుమ్లాపూర్ సర్పంచ్ లింగాల ఆనంద్,అర్నకొండ సర్పంచ్ లక్ష్మి, గ్రామాల ఉప సర్పంచ్లు, గ్రామ కార్యదర్శులు, రైతులు పాల్గొన్నారు.




## పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సన్మానం

**ఇల్లంతకుంట మే 4(ప్రజాజ్యోతి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలగా చదివి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ఆమె అన్నారు విద్యార్థుల విజయానికి ఎంతో కృషి చేసిన ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కొట్టె రజిత , హై స్కూల్ హెచ్ ఎమ్ బోయిని తిరుపతి , వార్డ్ మెంబర్ బండారి రాని రవి అనిల్ కుమార్ ఉపాధ్యాయులు రమేష్ మంద పద్మలత , కొండ రమేష్ జోగులా పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

## గర్షకుర్తి రైతు వేదికలో రైతు వారోత్సవం




**గంగాధర మే 04: (ప్రజా జ్యోతి )** మండలంలోని గర్షకుర్తి రైతు వేదికలో సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మట్టి పరీక్ష ఖచ్చితంగా చేసుకోవాలని, సమగ్ర పోషక యాజమాన్యం చేపట్టాలని ఏఈఓ వి గోపీచంద్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గర్శకుర్తి సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ హరీష్, రైతులు పాల్గొన్నారు.

## 6 న.ఎస్సీ కార్పొరేషన్ పథకానికి. ఇంటర్వ్యూ లు

**ఎంపీడీవో. కలికోట రామ్మోహన చారి.**



**కాల్వ శ్రీరాంపూర్ మే 4 (ప్రజా జ్యోతి)** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. గల. మండల పరిషత్ కార్యాలయంలో. ఈనెల 6 న. బుధవారం రోజున. ఎస్సీ కార్పొరేషన్ పథకానికి. ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు. ఎంపీడీవో కలికోట రామ్మోహన చారి. తెలిపారు. దరఖాస్తు చేసుకున్న. యువతి యువకులు .ఉదయం 10 గంటలకు .ఇంటర్వ్యూ హాజరుకావాలని. ఆయన సూచించారు.



## ఉచిత అంబలి కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే

**శంకరపట్నం, మే 4( ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో వెలుగునీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొలంగూర్ గ్రామంలో వేసవి కాలం సందర్భంగా ప్రజలకు ఉచిత అంబలి కేంద్రాన్ని నిర్వాహకులు సంస్థ చైర్మన్ మోరే గణేష్ విజయ ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని స్థానిక మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దండు రాజేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు బసవయ్య గౌడ్ ప్రజలకు అంబలి అందజేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ వెలుగునీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మొలంగూర్ గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా చేస్తున్న నిర్విరామ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు, ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు, యువకులు , మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశం తీర్పు స్పష్టం – ఎన్డీఏ ఘన విజయం: రానున్న రోజులలో తెలంగాణలో కమలం ఖాయం

**ఇల్లందకుంట మే 4(ప్రజాజ్యోతి):**ఈరోజు వెలువడిన ఎన్నికల ఫలితాలు దేశవ్యాప్తంగా ప్రజల అభిప్రాయాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తున్నాయని బీజేపీ సీనియర్ నాయకుడు మట్ట పవన్ రెడ్డి పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో ఎన్డీఏ కూటమి సాధించిన విజయం ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు ఇచ్చిన మద్దతుగా ఆయన అభివర్ణించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో వచ్చిన ఫలితాలు ప్రజల్లో మార్పు పట్ల ఉన్న ఆకాంక్షను స్పష్టంగా చూపిస్తున్నాయని తెలిపారు. దేశ ప్రజలు అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు ఎన్డీఏపై విశ్వాసం ఉంచారని అన్నారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసిన ఆయన, "దేశంలో మార్పు ప్రారంభమైంది... తెలంగాణలో కమలం వికసించడం ఖాయం. ఇది ప్రజల సంకల్పం, ఇది భవిష్యత్ దిశ" అని పేర్కొన్నారు.ప్రధాని నాయకత్వంలో దేశం వేగంగా అభివృద్ధి దిశగా సాగుతోందని, అదే అభివృద్ధిని తెలంగాణలో కూడా తీసుకురావడం బీజేపీ లక్ష్యమని మట్ట పవన్ రెడ్డి అన్నారు

## ప్రకృతి ప్రకాష్ కు స్వర్ణ నంది పురస్కారం



**కొనరావుపేట, మే 04(ప్రజా జ్యోతి)**ఆనందోబ్రహ్మ స్వర్ణనంది పురస్కారాన్ని సినీ నటులు డాక్టర్ బాబు మోహన్ చేతుల మీదుగా ప్రకృతి ప్రకాష్ కు 2026 స్వర్ణ నంది పురస్కారంరాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన పర్యావరణ ప్రేమికుడు డా,ప్రకృతి ప్రకాష్ కు ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ ప్రభుత్వ సౌజన్యంతో యిమ్మడి సిల్వర్ గ్రూప్ చైర్మన్ రమేష్ యిమ్మడి.ఇండియన్ బ్యాంక్ మేనేజర్ కుంభం రమేష్ బాబు హైదరాబాద్. అనువాద శాఖ జిఏడి సెక్రటేరియట్ హైదరాబాద్డిప్యూటీ డైరెక్టర్ వెలుగు నాగర్జున, చేతుల మీదుగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో ప్రకృతి ప్రకాష్ కు 25 సంవత్సరాలుగా చిన్ననాటి నుండే పరివరణ పరిరక్షణ కోసం ప్రకృతి పచ్చదనం కోసం చెట్ల కింద రాలిన విత్తనాలను సేకరించి అడవుల్లో డోన్లతో వేద జల్లినందుకు నిరంతరం ప్రకృతి సంరక్షణకై సాగుతున్నందుకు, స్వర్ణనంది పురస్కారాన్ని, బహుకరించారు.సి నీ నటుడు డాక్టర్ బాబు మోహన్ , మాట్లాడుతూ ప్రకృతిని ప్రేమించిన వాడు, ప్రకృతి దీవెనలతో పచ్చగా జీవిస్తాడని , ప్రకృతిని ప్రేమించేవాడు దైవ సంకల్పం తోనే ప్రకృతినీ ప్రేమిస్తాడని ప్రకృతిని ప్రేమించే వారిని గౌరవించాలని , ప్రకృతిని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని రక్షిస్తుందని, తరగని ఆస్తిపాస్తులు ఉన్న ప్రకృతి పచ్చగా చూస్తేనే పచ్చగా జీవిస్తారని ప్రకృతి ప్రకాష్ చేస్తున్న సేవలు భావితరాలకు పచ్చని భవిష్యత్తు బాటలని కొనియాడారు, సత్యనారాయణ, సభాధ్యక్షులు యిమ్మడి సిల్వర్ గ్రూప్ రమేష్ యిమ్మడి, ఉత్సవ కమిటీ సభ్యులు మొగిలి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ నాగ సాయి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులను ఎంపిక చేసి ఏండ్లు గడుస్తున్నా.పని పూర్తయ్యేది ఎప్పుడు.పంపిణీ చేసేది ఎప్పుడు.



**కాల్వ శ్రీరాంపూర్ మే 3 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ని పాండవుల గుట్ట సమీపంలో ఇండ్లు లేని నిరుపేదల కొరకు కోట్లాది రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్.ఇండ్లు నిర్మించారు. అవి సుమారు పది సంవత్సరాల నుండి పనులు పూర్తి చేయడం. లేద నీ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్లు లేని పేదలకు ఇండ్లు నిర్మించాలని. సహోద్దేశంతో గత టిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయంలో. ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి ఇండ్లు ఇండ్లు నిర్మించింది. మండలంలోని లబ్ధిదారులను ఎంపిక చేసింది. ప్రభుత్వాలు మారిన. పాలకులు మారిన. అవి పూర్తి కాకపోవడంతో. డబుల్ బెడ్ రూమ్ ఎంపిక చేసిన లబ్ధిదారులు ఎప్పుడూ అని ఎదురుచూస్తున్నారు. లబ్ధిదారులు ఎట్లాగూ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తారు .అని ఆనందంతో. ఉన్న ఇండ్లను బాగు చేసుకోలేక. అద్దె గృహాల్లో ఉంటున్నారు. ప్రభుత్వాలు మారిన ఈ ఇండ్ల నిర్మాణం గురించి పట్టించుకునే నాధుడు లేక. గత ఏళ్ల నుండి పనులు పూర్తి చేయడం లేదు. పేదలు అంటే పాలకులకు ఎంత పట్టిం పో. దీన్ని బట్టి అర్థమవుతుంది. ఇండ్లు పంపిణీ చేయం ది. లబ్ధిదారులను. ఎందుకు ఎంపిక చేసినట్లు. అని పలువురు లబ్ధిదారులు. ప్రశ్నిస్తున్నారు. ఓవైపు వర్షాకాలం సమయం దగ్గర పడుతుండడంతో. లబ్ధిదారులు ఈ సంవత్సరమైనా. ఇండ్లను పంపిణీ చేస్తారో. లేదో అని. వా పోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత .అధికారులు ప్రజాప్రతినిధులు .చర్య తీసుకుని. డబుల్ బెడ్ రూమ్ లో .మిగిలిన పనులను. పూర్తి చేసి. లబ్ధిదారులకు అందజేయాలని. లబ్ధిదారులు కోరుతున్నారు.

# రైతు సంతోషమే లక్ష్యం



**సుల్తానాబాద్, మే 4: (ప్రజా జ్యోతి)** రైతు సంతోషంగా ఉంటేనే సమాజం మొత్తం సంతోషంగా ఉంటుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రైతు వారోత్సవాల్లో సోమవారం సుల్తానాబాద్ మండలం కనుకుల గ్రామంలోని రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు ఎప్పటికీ ఒకే పంటపై ఆధారపడకుండా మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటల మార్పిడి చేపట్టాలని సూచించారు.

**కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు**

పెద్దపల్లి నియోజకవర్గంలో "విజ్ఞన్న భరోసా" పథకం ద్వారా కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, అధికార యంత్రాంగంతో సమన్వయం చేస్తూ రైతులకు నష్టం లేకుండా ప్రతి గింజ కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కటింగులు లేకుండా కొనుగోళ్లు జరుగుతున్న నియోజకవర్గం పెద్దపల్లేనని ఆయన అన్నారు.

**బీఆర్ఎస్‌పై విమర్శలు**

గత పది సంవత్సరాల్లో బీఆర్ఎస్ నాయకుల అండతో రైతులను కటింగుల పేరుతో దోచుకున్నారని ఆయన ఆరోపించారు. రైతుల పక్షాన తాను ఎప్పటికీ నిలబడతానని, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, పలు గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కు రోబోటిక్ మోకాలు కీలు మార్పిడి చికిత్స తీసుకురావడం అభినందనీయం

**కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్ టౌన్, మే 4 (ప్రజాజ్యోతి )** హైదరాబాద్ మినహా తెలంగాణలోనే తొలిసారిగా రోబోటిక్ మోకాలు కీలు మార్పిడి చికిత్స విధానాన్ని కరీంనగర్‌కు తీసుకురావడం అభినందనీయమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్‌లోని రెనే హాస్పటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారి స్వామి, మేనేజింగ్ డైరెక్టర్ డా. బంగారి రజని ప్రియదర్శిని సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు.నిన్న దోపిడి దొంగల కాల్పుల్లో గాయపడిన వ్యక్తిని పరామర్శించేందుకు రెనే హాస్పిటల్‌కు వచ్చిన బండి సంజయ్, ఆసుపత్రిలో ఇటీవల ఏర్పాటు చేసిన రోబోటిక్ వైద్య విభాగాన్ని సందర్శించారు. రోబోటిక్ మోకాలు కీలు మార్పిడి చికిత్స విధానం ఎలా పనిచేస్తుందనే విషయాన్ని వైద్యుల నుంచి వివరంగా తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఎక్కువ ఖర్చుతో కూడుకున్నప్పటికీ ఇలాంటి ఆధునిక వైద్య పరికరాలను జిల్లాకు తీసుకురావడం సాహసోపేతమైన నిర్ణయం. ఈ ప్రాంత ప్రజలు ఈ అత్యాధునిక వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు ప్రవీణ్ రావు, సోమిడి వేణు, బీజేపీ నాయకులు, ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేదవాడి కళల సహకారం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**గంభీరావుపేట మే 4 (ప్రజా జ్యోతి);**పేద ప్రజల కలల సహకారం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని ఇచ్చిన ఆరు గ్యారెంటీలనుఅమలు చేస్తున్నామని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు, సోమవారం రోజున లింగన్నపేటలోని ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలను ప్రారంభించిన అనంతరం విలేకరులతో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడారు, కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, బి ఆర్ ఎస్ ది దుష్ట దుహంకార అవినీతి పరిపాలన అన్నారు.ఈ రాష్ట్రంలో గాని దేశంలో గాని పేద,రైతుల, నిరుద్యోగుల, విద్యార్థుల, ఉద్యోగుల కలల సహకారం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందన్నారు, కానీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ , పేదవాడికి ధనవంతుడికి తేడా లేకుండా సన్న బియ్యం తీసుకొచ్చిన చరిత్ర రేవంత్ రెడ్డి దన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొమిరిశెట్టి విజయలక్ష్మి తిరుపతి,కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు,సర్పంచ్ ఎల్లయ్య ఉపసర్పంచ్ నరసింహులు మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గంగి స్వామి, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గుర్రం రాజు గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు తాజ్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలుకై జాప్యం. రోడ్డుపై రైతుల ధర్నా.

**కోనరావుపేట,మే.04(ప్రజా జ్యోతి)** వరి ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడాన్ని నిరసిస్తూ అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం కొనరావు పేట మండలం సుద్దాల గ్రామంలో కుంటెల్లి నాగరాజు, ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు రోడ్డుపై ధర్న నిర్వహించారు.దాదాపు నెల రోజుల నుండీ వడ్లను కల్లాలలో పోసిన రైతులకు ఎదురుచూపులే మిగిలాయని ప్రజా ప్రభుత్వం అని చెప్పే నాయకులు కొనుగోలు కేంద్రాలు ప్రారంభమే తప్ప రైతులకు ఒరిగింది మాత్రం శూన్యహస్తాలే అని ఈ సందర్భంగా నాయకులు రైతుల ఆగ్రహం వ్యక్తం చేశారు.లారీలను సకాలంలో పంపించి చివరి గింజవరకు వెంటనే మిల్లులకు తరలించాలని ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేసారు.నాలుగు రోజులైతే వర్షాలు మొదలయ్యే క్రమంలో ఇప్పటివరకు ఒక్క లారీ వడ్లను కూడా మిల్లులకు తరలించిన దాకాలాలు లేవని రైతులను ఇబ్బంది పెడుతూ ఇలాగే కొనసాగింపు కార్యక్రమలు చేపడితే ముమ్మందు రైతు ధర్నాలను ఉధృతం చేయడం జరుగుతుందని హెచ్చరించారు.రైతు కు ఏ విధంగా సాయపడని ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలకు అధికారులను నాపంపాలని కోరారు.రైతు లేనిదే రాజ్యం లేదన్న గత ప్రభుత్వ నినాదాన్ని ఈ ప్రభుత్వనికి గుర్తు చేశారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి:: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, ప్రతినిధి మే 04 ప్రజా జ్యోతి;** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా *జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష* సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం బండారిగుంట గ్రామానికి చెందిన సుధాకర్ రవీందర్, శోభన్ తమకు గ్రామ శివారు సర్వేనెంబర్ 556 లోని ఎకరం 22 గుంటల భూమి ఉందని దీనిని కొందరు అక్రమంగా దొంగ పట్టా చేయించుకున్నారని దీనిని పరిశీలించి ఆ పట్టా రద్దు చేసి మా పేరును విరాసిత్ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన ఎం రాఘవరెడ్డి తనకు అన్నం పెట్టకుండా పోషణకు వేధిస్తున్న ఇద్దరు కుమారులు కోడలి పై చర్య తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా సంక్షేమ అధికారిగా రాస్తూ వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు పెద్దపల్లి పట్టణానికి చెందిన జి సుమలత తనకు జీవనోపాధి కింద ఏదైనా ఉపాధి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

### వేములవాడలో శ్రీ భీమేశ్వర స్వామి ని దర్శించుకొన్న

## కరీం నగర్ జిల్లా కలెక్టర్



**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి.** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ కి ఆలయ అర్చకులు, వేద పండితులు సంప్రదాయ పద్ధతిలో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి మండపంలో కలెక్టర్ కి స్వామి అమ్మవార్ల శేషవస్త్రం, లడ్డు ప్రసాదం, ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ జి. అశోక్ కుమార్, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బీ జే పీ అర్బన్ మండలం సమావేశం



**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి.** వేములవాడ అర్బన్ మండలం అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ అధ్య క్షతన సమావేశం జరిగింది భారత దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మో డీ మూడవసారి ప్రధాన మంత్రి అయిన తర్వాత ఈనెల 10వ తారీఖు నాడు హైదరాబాద్ కి విచ్చేస్తున్న సందర్భంగా ఈనెల 12వ తేదీ నాడు పార్లమెంట్ స భ్యులు, కేంద్రమంత్రి బండి సంజ య్ కుమార్ ఆధ్వర్యంలో జరిగే హిందూఏక్తాయాత్రసమావేశాలువిజయవంతంచేయాలనీకోరారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాబి జె పి జిల్లా కార్యదర్శి గోపాడి సు రేందర్ రావు హాజరు కావడం జ రిగింది.వెంకటే శ్వరరావు జింక అనిల్ ప్రశాంత్ మండలఉపాధ్యక్షులుఎరుగోకుల రమేష్ తిప్పరవేణి రాజు కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె భాస్కర్ నాయకులు పేరంగాని మల్లేశం కోలనూరి సంజీవరెడ్డి పోచంపల్లి బాను కంసాని రాము ముడికే రా ములు పల్లెబోయిన శేఖర్ పల్లెబో యిన కనకరాజు నాంపల్లి తిరుప తి ముదాం శ్రీనివాస్ దామోదర్ రె డ్డినాగరాజుబొల్లుతిరుపతిమరిపెద్ది వికాస్తదితరులుపాల్గొన్నారు

# డాక్టరేట్ పొందిన మీసాల శ్రీజ



**ఇల్లంతకుంట మే 4(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామానికి చెందిన మీసాల శ్రీజ ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్ డి పట్టా పొందింది.2021 2026 విద్యా సంవత్సరానికి గాను పి హెచ్ డి (అగ్రికల్చర్ అగ్రనామి ) శ్రీజ పట్టా పుచ్చుకుంది. గైడ్ గా డాక్టర్ బి. పద్మజ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ నేత్రుత్వంలో పి హెచ్ డి ని శ్రీజ పూర్తి చేసింది. వైవా పరిశీలకులుగా వ్యవహరించిన తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం సైంటిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. మురళి చేతుల మీదుగా పట్టా అందుకుంది.తల్లి మీసాల హంసలీల అంగన్వాడీ టీచర్ గా , తండ్రి మీసాల రాజమౌళి పత్రిక విలేఖరిగా విధులు నిర్వర్తిస్తారు.నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలో జిల్లెల్ల లోని బాబు జసగజీవన్ రామ్ వ్యవసాయ కళాశాలలో టీచింగ్ అసోసియేట్ గా విధులు నిర్వర్తిస్తోంది.ఇంటర్ శ్రీచైతన్య కళాశాల హైదరాబాద్, బిఎస్సి (అగ్రి కల్చర్ ) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ హైదరాబాద్ లో, ఎమ్మెస్సి ( అగ్రికల్చర్ ఇన్ అగ్రనామి ) ఒడిస్సా వ్యవసాయ విశ్వ విద్యాలయం, పి హెచ్ డి (అగ్రికల్చర్ ఇన్ అగ్రనామీ ) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విద్యాలయంలో పూర్తి చేసి తన ప్రతిభను చాటుకుంది. సాధారణ కుటుంభం నుండి వచ్చిన శ్రీజ అసాధారణ అగ్రికల్చర్ డాక్టరేట్ పట్టాను అందుకున్న శ్రీజను బంధువులు, మిత్రులు, మండల ప్రజలు అభినందిస్తున్నారు.

# పేకాట స్థావరం పై పోలీసుల దాడి

**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట్ గ్రామ సమీపంలో 5గురు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు వారి ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. వేములవాడ రూరల్ మండల పరిధిలో గల హన్మాజిపేట నందు పేకాట ఆడుతున్న రామ్ రెడ్డి, దేవయ్య, సతీష్, భూమయ్య మరియు రణదీర్ రెడ్డి అను వ్యక్తులు పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి పేక ముక్కలు, రూపాయలు 7750/ మరియు 4 సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయటం జరిగింది.ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం మాట్లాడుతూ అసంఘిక కార్యకలాపాలకు పాల్పడితే శిక్ష తప్పదు అని, అన్నీ గ్రామాలలో పేకాట స్థావరాలపై, గంజాయి పై ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. కాబట్టి ఇలాంటి అసంఘిక కార్యకలాపాల పై సమాచారం అందించి పోలీస్ లకు సహకరించాలని వారి వివరాలు అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



## యువత అన్ని రంగాల్లో రాణించాలి

**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి.** యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, క్రీడాకారులనుప్రోత్సహించడానికి కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించామని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో రూరల్ మండలానికి చెందిన 7జట్ల క్రికెట్ క్రీడాకారులకు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి, సర్పంచులు జుట్టు నరేష్, షాదుల్లా, సీనియర్ నాయకులు ఏస తిరుపతి, గడ్డం హన్మండ్లు, కటకం మల్లేశం, బాల్ రెడ్డి, పెంద్యాల తిరుపతి, పెంద్యాల శంకర్, జంకె శ్రీనివాస్ రెడ్డి, తంపుల సుమన్, నాయకులు పసుల అంజి,ఉపసర్పంచ్ లు పొన్నం మహేష్, బాల కిషన్, నాయకులు వెంకటేశ్, ప్రవీణ్, సాయి , బాపు రెడ్డి,రమేష్, సంతోష్, ప్రశాంత్ రెడ్డి, శ్రవణ్, రిక్కి తదితరులు ఉన్నారు.



## గ్రామాభివృద్ధికి పాడి ఉదయ్ నందన్ రెడ్డి

**వీణవంక, మే 4 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించబడిన శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రముఖ నాయకుడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి తన అభిమానులతో కలిసి దేవాలయాన్ని దర్శించుకున్నారు. ప్రతి పండుగ, ఉత్సవానికి ఆయన అందిస్తున్న మద్దతు అభినందనీయమని తెలిపారు. ఆయన సేవలకు ప్రతిగా గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి, ఎం. సమ్మిరెడ్డి, దూలం అంజిగౌడ్, కిరణ్, నాని యాదవ్, మంతెన శ్రీధర్, సముద్రాల బిక్షపతి, తాళ్లపెల్లి కుమారస్వామి, దాసారపు లోకేష్, వంశీ కృష్ణ, చెందు, సిరిగిరి శేఖర్, పస్తాం కుమార్, తోట్ల రాకేష్, సుదర్శన్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిన్ననాటి స్నేహితురాలికి ఆర్థిక సాయం

**కొనరావుపేట, 04.మే(ప్రజా జ్యోతి)** కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని రేణుక,భర్త నరహరి ,ఇటీవలే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాగా వారి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు.ఆపదలో మేమున్నామని 200708 పదవ తరగతి పూర్వపు విద్యార్థులు 24 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించరూ. ఈ సందర్భంగా స్నేహం అంటే కష్టసుఖాల్లో ఒకరికొకరు తోడుగా ఉండటమేనని పేర్కొన్నారు. ఈ సహాయం అందుకున్న స్నేహితురాలు ఆవేదన వ్యక్తం చేస్తూ. తనకు అవసరమైన సమయం లో తోడుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం అందించిన పూర్వపు విద్యార్థులను అభినందించారు.ఇందులో భాగ్యలక్ష్మి,రమ్య,సంగీత,సుకన్య,కె మహేష్,రవి,కుమారస్వామి,మహేష్,సంపత్ లు ఉన్నారు.

# బిజెపి నాయకులు హర్షం



**గంభీరావుపేట మే 4 (ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండల కేంద్రంలో సోమవారం రోజున బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ ఆధ్వర్యంలో

మూడు రాష్ట్రాల్లో జెండా ఎగురవేసిన భారతీయ జనతా పార్టీకి ఇది సాధారణ విజయం కాదు... ప్రజల విశ్వాసానికి ప్రతీక ప్రజల ఆశీస్సులతో, అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన నరేంద్ర మోడీ గారి నాయకత్వానికి ఇది ఘనమైన గుర్తింపు. ఇది గెలుపు మాత్రమే కాదు - ఇది అభివృద్ధి పై ప్రజల తీర్పు, ఇది దేశభక్తి పై ప్రజల నమ్మకం! ఈ గెలుపు ప్రతి కార్యకర్త శ్రమకు ఫలితం, ప్రతి ఓటు వెనుక ఉన్న విశ్వాసానికి గౌరవం! రానున్న రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ఆశభావాన్ని వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో రైతుల అష్ట కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం! ధాన్యం కొనుగోలు పేరుతో రైతులను మోసం చేస్తూ, రైతుల కష్టాలను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం! ధాన్యం కొనుగోలు పేరుతో రైతులను మోసం చేస్తూ, మాటలు ఎక్కువ - పనులు శూన్యం! ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రైతులు సరైన గుణపాఠం చెప్పే సమయం త్వరలోనే ఆసన్నమైతది. రైతు వ్యతిరేక విధానాలు ఇక చాలు! కాంగ్రెస్ వైఫల్యాలకు ముగింపు పలకాలి!

భారత్‌లో భవిష్యత్తు మళ్లీ బిజెపిదే!ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ సర్పంచ్ లు పొన్నాల మహేష్ బండ సుకన్య దేవయ్య సీనియర్ నాయకులు రాజు గౌడ్ డాక్టర్ సత్యనారాయణ సర్వోత్తమ్ శ్రీనివాస్ రవీందర్ కృష్ణ కాంత్ యాదవ్ శ్రీనివాస్ దేవేందర్ యాదవ్ చంద్రం యాదవ్ రమేష్ పుల్యానాయక్ దేవా గౌడ్ మహేష్ యాదవ్ దేవరాజు నాయకులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ లెక్కింపు

**ధర్మారం,మే 4(ప్రజాజ్యోతి న్యూస్):**ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం ఆలయ మండపంలో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానానికి వివిధ మార్గాల్లో గణనీయమైన ఆదాయం సమకూరింది.టెండర్ల ద్వారా లడ్డు, ప్రసాదం,పులిహోర విక్రయాల ద్వారా రూ.2,30,000, కొబ్బరికాయలు, కోరమీసాలు,పట్టేనామల ద్వారా రూ.1,11,000, కొబ్బరికాయ ముక్కల ప్రోగుచేయుట ద్వారా రూ.33,000 ఆదాయం లభించింది. ఇలా టెండర్ల ద్వారా మొత్తం రూ.3,74,000 సమకూరింది.అలాగే హుండీల ద్వారా రూ.5,34,756, ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.69,810 ఆదాయం వచ్చింది. ఈ మొత్తాలను కలిపి దేవస్థానానికి మొత్తం రూ.9,78,566 ఆదాయం



లభించింది. అదనంగా మిశ్రమ బంగారం 2 గ్రాములు, మిశ్రమ వెండి 120 గ్రాములు కూడా భక్తులు సమర్పించారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ,ఈ.ఓ కోస్నా కాంతా రెడ్డి, ఆలయ చైర్మన్ పోలుదాసరి సంతోష్, గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య,గ్రామ సెక్రటరీ మారుతీ పాల్గొన్నారు. అలాగే ధర్మకర్తలు జంగిలి రాజు, సాగంటి సంతోష్, నూనె లక్ష్మి, జక్కుల మానస, షేర్ల శ్రీనివాస్, బొబ్బిలి మహేష్, అర్చకులు గరిమిళ్ల రవి, ధర్మారం పోలీస్ సిబ్బంది, గ్రామప్రజలు,పెద్దపల్లి శ్రీవల్లి సేవా సభ్యులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ కోసం స్థలం కేటాయించాలి



**సుల్తానాబాద్, మే 4 (ప్రజా జ్యోతి)**: డా. బి.ఆర్. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సుల్తానాబాద్ తహసిల్దార్ ఎండి బసిరుద్దీన్‌కు వినతి పత్రం అందజేశారు. పట్టణంలోని సుభాష్‌నగర్‌లో 779 సర్వే నెంబర్లలో ఉన్న ప్రభుత్వ భూమిలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 10 గుంటల స్థలం కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా తహసిల్దార్ ఎండి బసిరుద్దీన్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే స్థలంపై సర్వే నిర్వహించి భూమి కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి రాహుల్, ఆరెపల్లి రాకేష్, మాజీ వార్డు సభ్యుడు ఆరెపల్లి ఇలా రావు, న్యాతరి మోహన్, ఆరెపల్లి రాయమల్లు, చిలుముల ప్రదీప్, ఆరెపల్లి రితీష్ తదితరులు పాల్గొన్నారు.



## భూమి ఆరోగ్యంతో రైతు భవిష్యత్ సురక్షితం

**వీణవంక, మే 4 (ప్రజాజ్యోతి )** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో రైతు వారోత్సవాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో భూసార పరిరక్షణపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు.మండలంలోని వీణవంక, వల్బాపూర్, రెడ్డిపల్లి, కోర్కల్, చల్లూరు రైతు వేదికల్లో నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భూమి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో రైతులకు వివరించారు. భూసార పరీక్షల ప్రాముఖ్యత, మట్టిశాంపిల్లు సేకరించే సరైన విధానం, పంటలకు తగిన ఎరువుల వినియోగంపై అధికారులు సమగ్రంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ సునీత, ఎంఏఓ గణేష్, ఏఈఓలు సంగీత, గౌతమి, అచ్యుత్, శ్రవణ్ పాల్గొని రైతులకు సూచనలు అందించారు. రైతులు కూడా ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## భూ నిర్వాసితునికి నష్ట పరిహారం అందజేత

**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి.**వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో దాదిదేవయ్య గత కొన్ని సంవత్సరాలుగా రైతు పడుతున్న ఎదురుచూపులకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెరదించారు.. మరిపల్లి ప్రాజెక్టులో భాగంగా మర్రిపల్లి గ్రామానికి చెందిన రైతు దాది దేవయ్య తన భూమిని కోల్పోయి నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారు..కాగా ఇటీవల గత శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ ఆగ్రవాల్ తో కలిసి ప్రాజెక్టు పనులు పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించారు... ఆ సమావేశంలో రైతు దాది దేవయ్య తనకు నష్టపరిహారం పూర్తిస్థాయిలో రాలేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సంబంధిత రైతు వివరాలు అధికారులు సేకరించి నష్టపరిహారాన్ని పూర్తిస్థాయిలో చెల్లించాలని ఆదేశించారు.. ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి దాది దేవయ్యకు మిగిలిపోయిన నష్టపరిహారాన్ని సోమవారం ఆది శ్రీనివాస్ చేతులమీదుగా అందజేశారు...

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**తిమ్మాపూర్ మే 4 (ప్రజాజ్యోతి) :-** ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు మెరుగుపడటంతో పాటు, నిష్ణాతులైన ఉపాధ్యాయులు బోధన అందిస్తున్నారని తిమ్మాపూర్ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ అన్నారు.పదో తరగతి పరీక్షల్లో మన్నెంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించిన సందర్భంగా,సోమవారం పాఠశాలలో అభినందన సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ హాజరై ఐదు వందలకు పైగా మార్కులు సాధించిన నలుగురు విద్యార్థులను సన్మానించారు. జ్ఞాపికలు అందించారు. ఈ ఫలితాల సాధనలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె మోహన్ రావు,ఉపాధ్యాయ బృందం చేసిన కృషిని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, తమ పాఠశాలలో చేరే విద్యార్థుల చదువుకు, భవిష్యత్ ప్రగతికి పూర్తి బాధ్యత వహిస్తామన్నారు.వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూడిద కిషోర్, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ

**వే ము ల వా డ , మే , 4 : ప్ర జా జ్యో తి .** సోమవారం రోజున లక్ష్మీగణపతి రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు వాటర్ బాటిల్స్ తో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జూలపెల్లి విజయ, జూలపెల్లి రాజు ప్రణీత దంపతులు మరియు కుటుంబ సభ్యులు, శివుడికి ప్రీతికరమైన సోమవారం సందర్భంగా పేదలకు అన్నదానం చేయాలని సంకల్పంతో జగిత్యాల వాస్తవ్యులు నల్ల వసంత సతీష్ దంపతులు, పుట్టినరోజు సందర్భంగా కొండ సుధీర్ మరియు కుటుంబ సభ్యులు ఒక్కపూట



అన్నదానం చేయల నుకునే దాతలు ట్రస్టు సభ్యుల ను గాని ట్రస్ట్ ఫోన్ నంబరు 924 6939388కు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహే ష్ కోరారు. మధు మహేష్ రాజు రాజేందర్ రాహుల్ శ్రీధర్ మఠం శివకుమార్ పాల్గొన్నారు

## బిజెపి నాయకుల విజయోత్సవ సంబరాలు...

**కొనరావుపేట, మే.04(ప్రజా జ్యోతి)**కొనరావుపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి నందుకు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేస్తూ జై మోడీ ,జై బిజెపి ,అని నినాదాలతో హోరెత్తించారు. ప్రజలు విశ్వాసంతో మోడీ నాయకత్వంపై నమ్మకంతోనే వివిధ రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా



బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఇక్కడ కూడా డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పడటం తథ్యమని ఆయన ధీమ వ్యక్తం చేశారు. అవినీతి రహిత పాలన కేంద్రంలో మాదిరిగానే రాష్ట్రంలో కూడా అవినీతి రహిత పారదర్శక పాలన కేవలం బిజెపితోనే సాధ్యమని అన్నారు. బైరగోని సురేష్ గౌడ్, ఉపాధ్యక్షులు చింతల పరిశరములు, చల్ల జితేందర్ రెడ్డి ,దుర్గా శంకర్ ,బాలరాజు, సోషల్ మీడియా కన్వీనర్ జలంధర్ ,లంబ వేణు, అక్కమల్ల శంకర్, మల్లేశం, దేవయ్య, లింబయ్య, వికాస్, రాములు, విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

## సంటి మహేష్‌కు కేంద్ర మంత్రి బండిసంజయ్‌అభినందనలు.



**వేములవాడ, మే, 4 : ప్రజా-జ్యోతి.**భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియామకమైన సంటి మహేష్ సోమవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానంతరం తొలిసారిగా మంత్రిని కలిసిన మహేష్, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.అనంతరం వారు పార్టీ బలోపేతం, దళిత వర్గాల సమస్యల పరిష్కారంపై చర్చించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దళితుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని బండి సంజయ్ సూచించారు. సంటి మహేష్ నాయకత్వంలో ఎస్సీ మోర్చా మరింత ఉత్సాహంతో పని చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వారి వెంట బీజేపీ నేత చిక్కుడు మల్లేశం ఉన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు.ఎస్ ఐ

**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి** మద్యం సేవించి వాహనాలు నడపడం, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం చట్టరీత్యా నేరమాని చందుర్తి ఎస్సై జె. రమేష్ పేర్కొన్నారు. చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుచూ జిల్లా ఎస్. పి. శ్రీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు, చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడపడం (డ్రంకెన్ డ్రైవ్ ) మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడంపై ఒక ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ తనిఖీలో భాగంగా, చందుర్తి పోలీసులు మొత్తం 13 మద్యం సేవించి వాహనాలు నడిపిన కేసులు మరియు 10 బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన కేసులను నమోదు చేశారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ఏ ఆర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## బీజేపీ విజయోత్సవాలు

**ధర్మారం, మే4(ప్రజాజ్యోతి న్యూస్):**పశ్చిమ బెంగాల్, అస్సాం ,పుదీచెర్రీ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విజయం సాధించిన సందర్భంగా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యకర్తలు మిఠాయిలు పంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల లచ్చయ్య, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సూత్రపు మహేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు భైరి రఘువర్ధన్, బూత్ అధ్యక్షులు మహేందర్, అజయ్ పాల్గొన్నారు.అలాగే కార్యకర్తలు శేఖర్, సన్నీ, లక్ష్మణ్, ప్రశాంత్ తదితరులు హాజరై పార్టీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు. *బీజేపీ నేతల విజయోత్సవ సంబరాలు*
గంగాధర ..పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలలో బీజేపీ విజయకేతనం ఎగురవేసిన సందర్భంగా గంగాధర మండలం మధుర నగర్ ప్రధాన చౌరస్తాలో బీజేపీ నేతలు ఘనంగా వేడుకలను నిర్వహించారు. విజయోత్సవ సంబరాలు జరుపుకొని మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుక శ్రవణ్, పంజాల ప్రశాంత్, ఆకుల మనోహర్, ఎట్టపు కనుకయ్య, సాధల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ప్రాణాలతో చెలగాటం కొనుగోళ్లలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ ఆగ్రహం

**ముస్తాబాద్, మే 4 ( ప్రజా జ్యోతి ):**రాష్ట్రవ్యాప్తంగా వడ్లు, మక్కలు, జొన్నలు కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మెంగని మనోహర్ తీవ్రంగా ఖండించారు. రైతులు పంటలు కోసి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల వారి జీవితం అనిశ్చితిలో పడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




కొనుగోళ్ల కోసం పడిగాపుల్లో రైతులు - ప్రాణాలు గాల్లోకాడి పారేసిన కాంగ్రెస్ ప్రభుత్వం - రైతులపై నిర్లక్ష్యం వడదెబ్బ, వానదెబ్బ - రైతులకు డబుల్ దెబ్బ

పంట కోసం కాదు, ప్రాణాల కోసం పోరాటంరైతులు పంటలను రాశి పోసుకొని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందేమోనని రోజులు గడుపుతున్నారు. కానీ కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తీవ్ర నిరాశలో ఉన్నారు. ఎండల్లో వడ్లు ఆరబెట్టుకుంటూ, వానల్లో తడవకుండా కాపాడుకునేందుకు రైతులు పడుతున్న కష్టాలు వర్ణనాతీతం. పిడుగులు, వడగాలులు ప్రాణాలు తీస్తున్నా ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదని విమర్శించారు., ప్రతి కొనుగోలు కేంద్రంలో ఇదే దృశ్యం కనిపిస్తోందన్నారు. ఆదివారం ఒక్కరోజే ఇద్దరు రైతులు ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చూపిస్తోందన్నారు.

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోల్ గ్రామానికి చెందిన గౌరయ్య నాలుగు రోజులుగా ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ వడగాలికి వడ్ల కుప్పపైనే ప్రాణాలు కోల్పోయాడు. అలాగే మహబూబాబాద్ జిల్లా కురవి మండలం సూదనపల్లి కేంద్రంలో నెలరోజులుగా వడ్లు పోసి ఉంచిన రైతు నీలం వెంకన్న కాంటా వేస్తున్న సమయంలో పిడుగుపాటుకు గురై మృతి చెందాడు.

రైతులను బలిపీఠం ఎక్కిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, వెంటనే పంటల కొనుగోళ్లు ప్రారంభించి రైతులను ఆదుకోవాలని మెంగని మనోహర్ డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## రామచంద్రపూర్ లో అగ్నిప్రమాదం...



**రామడుగు,మే 04 (ప్రజా జ్యోతి)** రామడుగు మండలం రామచంద్రపురం లో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకున్నది.ఎండ వేడిమికి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రైతులు పంట పొలాలకు వేసుకున్న పైపులైన్లు మొత్తం పూర్తిగా ధ్వంసం అయ్యాయి అని రైతులు తెలిపారు. ఇట్టి ఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ వచ్చిన ఎటువంటి ఉపయోగం లేదని ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.ఇట్టి ఘటన స్థలానికి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ చేరుకొని జరిగిన నష్టపరిహారాన్ని స్థానిక ఎమ్మార్వోకు వివరించారు. ఇట్టి విషయంపై విచారణ చేపడతామని ఎమ్మార్వో తెలిపినట్లు రైతులు అన్నారు.

## గుంతలతో గండిపడిన రహదారి – స్వచ్ఛందంగా ముందుకొచ్చిన యువకుడు



**వీణవంక, మే 4 ( ప్రజాజ్యోతి ):**మండలంలోని కోర్కల్ గ్రామ పరిధిలో జమ్మికుంట-కరీంనగర్ ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. ప్రతిరోజూ వందలాది వాహనాలు, ముఖ్యంగా భారీ ఇసుక లారీలు రాకపోకలు సాగించడం వల్ల సుమారు కిలోమీటర్ మేర రహదారి పూర్తిగా దెబ్బతింది. గుంతలు పెరగడంతో కార్లు, ద్విచక్ర వాహనాలు సురక్షితంగా ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది.ఈ మార్గంలో నిత్యం ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితిపై ఆవేదన చెందిన మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంగా మణిదీప్ యాదవ్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రహదారి మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. తన ఖర్చుతో కంకర పోసి, బ్లేడ్ ట్రాక్టర్ సహాయంతో గుంతలను పూడ్చి రహదారిని కొంతవరకు సరిచేశారు.ఇటీవల తన ముందే ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కుటుంబం ప్రమాదానికి గురవడం చూసిన తర్వాత, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకూడదనే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన రహదారిపై ప్రయాణించడమే భయానకంగా మారిందని, వెంటనే శాశ్వత పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఏఐ, రోబోటిక్ లెర్నింగ్ ప్రోగ్రాం భేష్..!

**పెద్దపల్లి ప్రతినిధి మే 4 ప్రజా జ్యోతి;**వేసవి సెలవులను సృజనాత్మకంగా వినియోగించుకునేందుకుతెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్, టీ ఫైబర్, సూపర్ టీచర్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సూపర్ సమ్మర్ కంప్యూటర్, ఏఐ & రోబోటిక్స్ లెర్నింగ్ ప్రోగ్రాం'ను సోమవారం ప్రారంభమైంది. గాంధీ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ సమీపంలోని గాంధీ పార్క్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్‌ను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడి లెర్నింగ్ ప్రోగ్రాం తీరుపై అడిగి తెలుసుకున్నారు. ప్రోగ్రామ్ నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... విద్యార్థులు ఈ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకుని కంప్యూటర్, ఏఐ, రోబోటిక్స్‌పై ప్రాయోగిక జ్ఞానం పొందాలని సూచించారు. భవిష్యత్తులో



టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్ వినియోగం, ఏఐ యొక్క దైనందిన జీవితంలో ఉపయోగాలు, సరళమైన రోబోటిక్స్ నమూనాల తయారీ, ప్రాజెక్ట్ ప్రదర్శనలు వంటి అంశాల్లో ప్రాయోగిక శిక్షణ అందించనున్నారు. కార్యక్రమంలో ఏంఈఓ మల్లేశం, డీఆర్పీ ఎన్. రవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. రాంబాబు, స్వరూప్ చంద్, రమేష్, పీఆర్పీ శ్రీలతతోపాటు తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ మేనేజర్ శ్రీరామ్ రాహూల్ జువ్వాడి బృందం పాల్గొన్నారు.

## జలకళతో కళకళలాడుతున్న వేములవాడతెలంగాణచౌరస్తా*

**వేములవాడ,మే,4:ప్రజాజ్యోతి.**వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఉన్న వాటర్ ఫౌంటెన్, మళ్ళీ జలకళను సంతరించుకుని సందర్శకులకు కనువిందు చేస్తోంది. సాంకేతిక కారణాలు వల్ల గత కొంతకాలంగా వెలవెలబోయిన ఈ ఫౌంటెన్, తాజాగా చేపట్టిన మరమ్మతు పనులతో కొత్త శోభను అద్దుకుంది. పట్టణ సుందరికరణలో భాగంగా, ఈ ఫౌంటెన్‌ను పునరుద్ధరించాలని భావించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, స్వయంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షించారు. స్థానిక ఎమ్మెల్యే,



ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందించిన సహకారంతో, అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన పనులను పూర్తి చేయడంతో ఈరోజు సోమవారం సాయంత్రం నుంచి ఫౌంటెన్ తిరిగి తన పునః వైభవాన్ని చాటుకుంటోంది. ప్రస్తుతం రంగురంగుల విద్యుత్ కాంతుల నడుమ, పైపుల నుంచి చిమ్ముతున్న నీటి ధారలు అక్కడి వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చేశాయి. సాయంత్రం వేళల్లో స్థానికులు, చిన్నారులు, వృద్ధులు జలకళను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు మూలన పడిన ఈ ఫౌంటెన్ , ఇప్పుడు కళకళలాడుతోంది. పట్టణ ప్రజల కోరిక మేరకు తక్షణమే స్పందించి, మరమ్మతులతో ఈ ఫౌంటెన్‌ను తిరిగి అందుబాటులోకి తీసుకురావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడను ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. "ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూడటమే మాకు నిజమైన సంతృప్తియని . పట్టణంలోని పర్యాటకులు, స్థానికులు తమ సాయంత్రం వేళల్లో ప్రశాంతంగా గడపడానికి, ఒక ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనే ఉద్దేశంతో ఈ ఫౌంటెన్‌ను పునరుద్ధరించడం జరిగిందన్నారు. పట్టణాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఈ పనులన్నీ ప్రజల కోసం చేపట్టినవే, కాబట్టి ఈ సౌకర్యాలను అందరం కలిసి కాపాడుకుందాం అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పట్టణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దుతాం," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, ఎల్ల శ్రీనివాస్, రామతీర్థపు కృష్ణవేణి హరీష్, సిబ్బంది, తదితరులు వున్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో జలాభిషేకం



**వీణవంక, మే 4 ( ప్రజా- జ్యోతి )**మండలంలోని చల్లూరు, గొల్లపల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న శ్రీ భూలక్ష్మి, మహాలక్ష్మి సమేత బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతోంది. కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం జలాభిషేకం ఘనంగా నిర్వహించారు.గ్రామానికి చెందిన మహిళలు, పురుషులు బిందెలు, చెంబులతో నీటిని తీసుకువచ్చి విగ్రహాలపై జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బూడిద గుమ్మడికాయను ఇంటి వద్ద పూజించి, రాస గుమ్మడికాయలకు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించారు.సాయంత్రం పాలు, పెరుగు, తేనె, నెయ్యి, పంచదారతో తయారు చేసిన పంచామృతంతో విగ్రహాలకు అభిషేకం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మహోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భారీగా పాల్గొని భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.



## మంథనికి రూ. 15 కోట్ల సిఎస్ఆర్ ఎస్సీ కాంపోనెంట్ నిధుల మంజూరి పట్ల హర్షం

### మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**మంథని, మే 04 (ప్రజాజ్యోతి):**మంథని నియోజకవర్గానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 15 కోట్ల రూపాయల సిఎస్ఆర్ (ఎస్సీ కాంపోనెంట్) నిధులు మంజూరు చేయించారు. మంథని మండలానికి రూ. 3.30 కోట్లు నిధులు మంజూరు చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మంథనిలో కాంగ్రెస్ శ్రేణులు సోమవారం పాలాభిషేకం చేశారు. దళితుల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎస్సీ కులస్థులంటే శ్రీధర్ బాబు, మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు, శ్రీను బాబు కు ప్రత్యేక అభిమానం ఉంటుందని, దళితులను రాజకీయంగా, ఆర్థికంగా, సమాజంలో గుర్తింపు తేస్తున్నారని, దళితుల అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండలం లోని వివిధ గ్రామాల సర్పంచ్ లు మంథని మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్ లు వార్డ్ సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు

## సభ్యత్వ నమోదు బలోపేతంపై దృష్టి

**పెద్దపల్లి, ప్రతినిధి మే 4 ప్రజా జ్యోతి;**

తెలంగాణ రాష్ట్ర భారత రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుల ఆదేశాల మేరకు, పెద్దపల్లి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, భారత రెడ్ క్రాస్ సొసైటీ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా భారత రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, వైస్ చైర్మన్ తూము రవీందర్ పటేల్, ఈసీ సభ్యులు డీవీఎస్ మూర్తి, అంజన్ కుమార్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు.అదేవిధంగా, సభ్యత్వ నమోదు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా అదనపు కలెక్టర్‌ను నోడల్ ఆఫీసర్‌గా నియమించే అంశంపై కూడా చర్చించారు.

# మెగా జాబ్ మేళాను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




**కరీంనగర్ బ్యూరో, మే 4( ప్రజా-జ్యోతి )** కరీంనగర్ జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు మే 5న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను అధికారులంతా కలిసి సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు తెలిపారు.ఈనెల 5న మంగళవారం జరగనున్న మెగా జాబ్ మేళా నిర్వహణపై సోమవారం రాత్రి కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు వసతుల కల్పన నియామక ప్రక్రియ ప్రశాంతంగా చేపట్టేలా తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 5న మెగా జాబ్ మేళాను కలెక్టరేట్ కాంప్లెక్స్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. డీఈఈట్, టాస్క్ , ఉపాధి కల్పన కార్యాలయ సమన్వయంతో సుమారు 100 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. దాదాపు మెగా జాబ్ మేళాకు 5000 మంది వరకు నిరుద్యోగ యువత హాజరవుతారని అంచనా వేస్తున్నామని పేర్కొన్నారు. పక్కా ప్రణాళికతో జాబ్ మేళాను నిర్వహించాలని సూచించారు. నిరుద్యోగ యువతకు అన్ని ఏర్పాట్లు వసతులు కల్పించాలని పేర్కొన్నారు. అవగాహన కల్పించేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులు సమన్వయంతో జాగ్రత్తగా అన్ని చూసుకోవాలని తెలిపారు. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని లోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. జాబ్ మేళా లో పాల్గొనే అభ్యర్థులు ఉదయం 9 గంటలకు కలెక్టరేట్ కాంప్లెక్స్ లో రిపోర్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆర్డీఓ కే మహేశ్వర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి తిరుపతిరావు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీనివాస్ గౌడ్, జెడ్పి సిఈఓ శ్రీనివాస్ డిపిఓ జగదీశ్వర్ మెప్మా పీడీ స్వరూప రాణి, జిల్లా టాస్క్ మేనేజర్గంగ ప్రసాద్ తహసిల్దారులు లక్ష్మీ నరసింహారావు నరేందర్ తోపాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీనాయకుల సంబరాలు

**చిగురుమామిడి/మే 04 ప్రజా జ్యోతి**ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో సోమవారం వెలువడిన ఎన్నికల ఫలితాలలో మూడు అస్సాం, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాలలో బిజెపి ఎన్ డి ఏ కూటమి ఘన విజయం సాధించిన సందర్భంగా బిజెపి చిగురుమామిడి మండల అధ్యక్షులు పోలోజు సంతోష్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. దేశంలో బీజేపీ పార్టీ మరియు ఎన్డీఏ కూటమి ఎదురు లేని శక్తిగా ఎదుగుతుందని పశ్చిమబెంగాల్ లాంటి రాష్ట్రాలలో కూడా అక్కడి ప్రజలు బీజేపీ పార్టీకి పట్టం కట్టడం హర్షించ దగ్గ విషయమని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షా మరియు బీజేపీ జాతీయ అధ్యక్షులు నితిన్ నభిన్ మార్గదర్శకం లో ఈ మూడు రాష్ట్రాల్లో గెలుపొందడం జరిగిందని రానున్న రోజుల్లో తెలంగాణ లో కూడా అధికారం లోకి వస్తామని కార్యకర్తలకు ఈ ఫలితాల ద్వారా నమ్మకం కలిగిందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్, మాజీ ఉపసర్పంచ్ మహేందర్, ముంజ చంద్రయ్య, కంది శంకర్, భీమర లక్ష్మన్, బుర్ర శ్రీనివాస్ ,గందే చిరంజీవి, శ్రీమూర్తి సతీష్, నక్క రాజేందర్, దొంత కర్ణకార్ నదిగొట్టు కిరణ్ పేసారి హరీష్ శ్యమకూర్ మోహన్ రెడ్డి శ్యముకూర శేఖర్ రెడ్డి గుళ్ళ రాజు ఎన్నం సంతోష్ బారిగేలా మోహన్ నిమ్మ రమాకాంత్ రెడ్డి కయ్యం రజనీకాంత్ గాజుల నరేందర్ రెడ్డి ,బొల్లి రమేష్ , అప్పల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో బిజెపి సంబరాలు**

భారతీయ జనతా పార్టీ అస్సాం .పాండిచ్చేరి .బెంగాల్ రాష్ట్ర లలో అధికారంలోకి రావడం పట్ల. బిజెపి మండల అధ్యక్షుడు. చిలువేరు సంపత్ కుమార్ .ఆధ్వర్యంలో సోమవారం రోజున. స్వీట్లు పంపిణీ చేసి .బాణాసంచ పేల్చి. సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీధర్. నాయకులు ఎనగందుల సంతోష్. పూరెల్ల దిలీప్ .కారు పాకల శంకర్. మేడి పవన్. అగ్గిమల్ల మహేందర్ .హరీష్ .దేవేంద్ర రెడ్డి .బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# దేవాలయంపై రాజకీయం సరికాదు

**వీణవంక, మే 4 (ప్రజాజ్యోతి)**వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో సీతా రామాంజనేయ స్వామి దేవాలయాన్ని కేంద్రంగా చేసుకుని చోటుచేసుకున్న వివాదం రాజకీయ రంగు దాల్చడం పై మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి తీవ్రంగా స్పందించారు. దేవాలయ విషయాల్లో అనవసరంగా రాజకీయాలు చేయడం సరైంది కాదని ఆయన స్పష్టం చేశారు.గుడికి తాళం వేసిన ఘటనలో తనకు ఎలాంటి సంబంధం లేదని ఆయన వెల్లడించారు. ఆలయ పనివేళలకు సంబంధం లేకుండా వచ్చి రాజకీయ ప్రచారం చేయడం ద్వారా తమనే కించపరుచుకుంటున్నారని ప్రస్తుత సర్పంచ్ పై విమర్శలు గుప్పించారు.దేవాలయ బాధ్యతలను తాత్కాలికంగా గ్రామానికి చెందిన పురోహితుడికి అప్పగించామని, గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఆలయ నిర్వహణతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తిగా దాతలు, గ్రామస్తుల సహకారంతో జరిగిందని, తాను కూడా అందులో ఒక దాత మాత్రమేనని పేర్కొన్నారు.12 సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ రామాలయం నిర్మాణం ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగా కొనసాగిందని, ఇప్పుడే దీనిపై రాజకీయాలు చేయడం బాధాకరమని అన్నారు. ప్రస్తుత సర్పంచ్ ఇప్పటివరకు ఆలయ నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.ఇటీవల ఆలయ తరపున ప్రతి ఇంటికి చీరలు, జ్ఞాపికలు పంపిణీ చేసినప్పుడు మహిళా సర్పంచిని గౌరవంగా ఆహ్వానించి ఆమె చేతుల మీదుగా పంపిణీ చేయించామని తెలిపారు. అయితే అదే వ్యక్తులు ఇప్పుడు వ్యతిరేకంగా మాట్లాడటం ఆశ్చర్యకరమని అన్నారు.గ్రామ అభివృద్ధి, ఆలయ పూర్తి నిర్మాణం కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా సహకరించాలని ఈ సందర్భంగా మేకల ఎల్లారెడ్డి పిలుపునిచ్చారు.

# అక్రమ నిర్మాణంపై హైకోర్టు ఆదేశాలు అమలు కావడంలేదని ప్రజావాణిలో ఫిర్యాదు




**మంథని, మే 04 (ప్రజాజ్యోతి):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో మున్సిపల్ లీజ్ భూమి ప్లాట్ నంబర్ 41లో ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా కాంక్రీట్ స్లాబ్‌తో అక్రమ శాశ్వత భవనం నిర్మించారని మంథనికి చెందిన ఎం.డి. సుభానొద్దిన్ ఆరోపించారు. సోమవారం మంథని ఆర్డీఓ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డీఏఓ ఆంజనేయులు కు వినతి పత్రం అందజేశారు. వివరాల ప్రకారం, మంథని మార్కెట్ ఏరియాలో మున్సిపల్ లీజు భూమి ప్లాట్ నం 41 నిర్మాణం ప్రారంభమైన పునాదుల నిర్మాణ దశలోనే 2022 నవంబర్ 9న మంథని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు సమర్పించారు. అయినా కూడా నిర్మాణం కొనసాగుతూనే ఉండటంతో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వుల ప్రతీని జోడించి 2024 ఫిబ్రవరి 6న రెండోసారి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు అందజేసినట్లు సుభానొద్దిన్ తెలిపారు. మున్సిపల్ చట్టాల ప్రకారం లీజ్ భూమిలో గుడిసె లేదా తాత్కాలిక షెడ్ మాత్రమే నిర్మించుకోవాలని నిబంధనలు ఉన్నప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ ప్లాట్ నం 41 లో శాశ్వత నిర్మాణం జరిగిందని ఆయన ఆరోపించారు.ఇప్పటివరకు హైకోర్టు ఆదేశాలు అమలు కాలేదని, అధికారుల కాలయాపన, ఉదాసీనత కారణంగా అక్రమ నిర్మాణం మాత్రం ఆగలేదని ఆయన ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంటనే చర్యలు తీసుకుని అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయాలని, మున్సిపల్ భూమిని తిరిగి ప్రభుత్వ అధీనంలోకి తీసుకురావాలని వినతి పత్రంలో కోరారు. ప్రజావాణిలో పాటు ఫిర్యాదులతో సమస్యల పరిష్కారం కోసం డివిజన్ లోని నాలుగు మండలాలకు చెందిన ప్రజలు వినతులు అందించారు.



# కేటీఆర్ ఇష్టారాజ్యంగా మాట్లాడితే ఊరుకోం

**ఎమ్మెల్యే కవ్వంపల్లి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి**

**కరీంనగర్ టౌన్, మే 4( ప్రజాజ్యోతి )**జువెలరీ షాపు దోపిడీ ఘటనను రాజకీయ కోణంలో చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్ ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించబోమని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు.సోమవారం స్థానిక ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్‌తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాధ్యత గల పదవిలో ఉన్న కేటీఆర్ జరిగిన ఘటనపై విలువైన సూచనలు చేయాల్సింది పోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అవాకులు చెవాకులు మాట్లాడడం సరికాదన్నారు. కరీంనగర్ గడ్డపైకి వచ్చి బలుపు మాటలు మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. జువెలరీ షాపులో దొంగతనం జరిగితే దాన్ని రాజకీయాలకు వాడుకోవడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారు. సంఘటన జరిగిన వెంటనే ముగ్గురు ఎమ్మెల్యేలు, చైర్మన్ అందరం పరిస్థితిని పర్యవేక్షించాం. అది మీకు కనిపించలేదా?" అని ప్రశ్నించారు.కాల్పుల ఘటనలో నిందితులను సాధ్యమైనంత త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని వారు స్పష్టం చేశారు. పోలీసు యంత్రాంగం ఇప్పటికే దర్యాప్తును వేగవంతం చేసిందని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో జరిగిన సంఘటనలను ప్రజలు మర్చిపోలేదని కాంగ్రెస్ నేతలు అన్నారు. "మంథనిలో వామన్‌రావు, ఆయన భార్యను నడిరోడ్డుపై కత్తులతో హత్య చేసినప్పుడు మేము రాజకీయాలు చేయలేదు. దోషులను శిక్షించాలని మాత్రమే డిమాండ్ చేశాం. కానీ అప్పట్లో కూడా మీరు న్యాయం చేయలేకపోయారు" అని విమర్శించారు.ఈ విలేకరుల సమావేశంలో వూట్కూరి వెంకటరమణ రెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, పులి కృష్ణా, తిరుపతి రెడ్డి, కొరివి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 9వ వార్డులో బోర్వెల్ ప్రారంభం

**సుల్తానాబాద్: మే 4 (ప్రజా జ్యోతి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలియజేయడంతో, వెంటనే స్పందించి బోర్వెల్ నిర్మాణం చేపట్టి నల్లాల ద్వారా నీటి సరఫరాను ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు నిరంతర మంచినీటి సరఫరా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ, అదనంగా బోర్వెల్‌ల నిర్మాణం ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. గతంలో ఒకే ట్యాంకుతో సరఫరా జరిగేదని, ప్రస్తుతం ఐదు ట్యాంకులు నిర్మించామని, మరో పెద్ద ట్యాంక్ నిర్మాణం కొనసాగుతోందని చెప్పారు. త్వరలోనే ప్రతి ఇంటికి నిత్య నీటి సరఫరా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్‌రావు, కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్, కమిషనర్ పి. రమేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల్లో ధాన్యం వేగంగా అన్ లోడింగ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మే -04 (ప్రజాజ్యోతి)** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే లారీల నుంచి ధాన్యాన్ని వెంట వెంటనే అన్ లోడింగ్ చేయాలని రైస్ మిల్లర్లను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు, రవాణా తదితర అంశాలపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు, వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు? ఎంత తరలించారు? ఆన్లైన్ ఎంట్రీ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైస్ మిల్లర్లు హమాలీల సంఖ్య వెంటనే పెంచాలని, కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని వేగంగా అన్ లోడింగ్ చేయించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్లైన్ ఎంట్రీని పూర్తి చేయాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ అధికారులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరించిన రైతుల ఖాతాల్లో డబ్బులు వేగంగా జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, వెంట వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. అకాల వర్షాలు కురిసే ప్రమాదం ఉన్నందున ధాన్యం తడవకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లారీల ట్రాన్స్పోర్ట్ లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి అనుగుణంగా వాహనాలను సమకూర్చాలని దాన్యం తరలింపులో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.డీఆర్డీఓ గీత, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఎల్ బిచ్చిబాబు, మేనేజర్ నరసింహ, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, రైస్ మిల్లర్లు, లారీల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## పాల ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవనాన్ని ప్రారంభించిన చైర్మన్ రాజేశ్వరరావు

**చిగురుమామిడి /మే 04:** ప్రజా జ్యోతి చిగురుమామిడి మండలంలోని నవాబుపేట గ్రామంలో కరీంనగర్ డైరీ అనుబంధ సంస్థ పాల ఉత్పత్తిదారుల సంస్థ నూతన భవన ప్రారంభోత్సవాన్ని, కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ చల్మెడ రాజేశ్వరరావు,నవాబుపేట పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్,పాడి రైతులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కరీంనగర్ డెయిరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ..పాడి రైతులు ప్రయివేట్ డైరీలను నమ్మి మోసపోవద్దని ప్రయివేట్ యాజమాన్యాలు రైతు సంక్షేమాన్ని గురించి పట్టించుకోవన్నారు.వారు కేవలం ఆర్థికాభివృద్ధి దిశగా మాత్రమే కొనసాగుతారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో నేడు కరీంనగర్ డైరీ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారుల మన్నలను పొందుతూ అగ్రస్థానంలో కొనసాగుతుందన్నారు.రైతుల సంక్షేమం కోసం దూరదృష్టితో ఆలోచిస్తూనడుస్తుందన్నారు.గ్రామంలో పాల ఉత్పత్తిదారుల అనుబంధ సంస్థ 1990లో ప్రారంభించి పాడి రైతుల సహకారంతో నేటి వరకు కొనసాగుతుందన్నారు.కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సంస్థ పాడి రైతులకు సంక్షేమ కార్యక్రమాలు కళ్యాణమస్తు,పాడి రైతు భరోసా పథకం,రైతు పిల్లలకు స్కాలర్షిప్,పశుగ్రాసం పారితోషకం,పాల నిధి వంటి సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు.కాబట్టి పాల ఉత్పత్తిదారులు ప్రయివేటు డైరీలను ఆశ్రయించి నష్టపోవద్దని సూచించారు.కరీంనగర్ డైరీ లిమిటెడ్ సంస్థ పాల ఉత్పత్తిదారుల అందరి సహకారంతో కొనసాగుతున్న సంస్థ అన్నారు.ఈ కార్యక్రమంలో డైరీ బోర్డు డైరెక్టర్ అంతం సత్యనారాయణరెడ్డి, మేనేజర్ హుస్నాబాద్ ఎం. సి. సి.చింతపూల నాగయ్య,పిఅండ్ఐ కె శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు,రూట్ సూపర్వైజర్ సీత రవి, అగ్రహారం మేనేజర్ రవీందర్,వెటర్నరీ అసిస్టెంట్ సురేష్,బిఎస్పీ నియోజకవర్గ నాయకుడు బోయిని బాబు,ఎంఆర్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని సతీష్,అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోయిని విజయ్ కుమార్ పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కూలీ కార్మికుడి మృతి



**వీణవంక, మే 4 (ప్రజాజ్యోతి)** వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామ శివారులో విషాద ఘటన చోటుచేసుకుంది. ఇసుక లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ కూలీ కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.గ్రామానికి చెందిన పూదరి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, నరేష్ తండ్రి పూదరి సంపత్ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 3వ తేదీ ఆదివారం ఉదయం సుమారు 8 గంటల సమయంలో గ్రామ శివారులోని మానేరు ఒడ్డున ఉన్న ఇసుక క్వారీలో లారీలకు పరదాలు కప్పేందుకు వెళ్లాడు. మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో టీఎస్ 06 యుబి 5678 నంబరు గల లారీపై పరదాలు కప్పుతుండగా, డ్రైవర్ నిర్లక్ష్యంగా లారీని ముందుకు-వెనుకకు కదిలించడంతో సంపత్ అదుపు తప్పి కిందపడిపోయి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ విషయాన్ని అదే గ్రామానికి చెందిన పూదరి కొమురయ్య ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు తెలియజేశాడు.వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు, స్థానికుల సహాయంతో గాయపడిన సంపత్‌ను ప్యాసింజర్ ఆటోలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం 6:15 గంటలకు సంపత్ మృతి చెందినట్లు నరేష్ తెలిపారు.రాత్రి కావడంతో సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. మృతదేహాన్ని జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్లు తెలిపారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని ఆరోపిస్తూ, సంబంధిత డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు పోలీసులను కోరుతున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.

# సీఎం రేవంత్ పాలనలో లా అండ్ ఆర్డర్ సంక్షోభం

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్**
- **పీఎంజే జ్యువెలరీ కాల్పుల బాధితులను పరామర్శించిన కేటీఆర్**





**కరీంనగర్ క్రైం,మే 04,ప్రజాజ్యోతి:** సీఎం రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సంక్షోభం ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు,కరీంనగర్ నగరాన్ని కుదిపేసిన పీఎంజే జ్యువెలరీ కాల్పుల్లో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం వెంకటాద్రి,రేణి ఆసుపత్రిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్,ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డితో కలిసి పరామర్శించారు,దాడికి సంబంధించిన విషయాలు అడిగిన తెలుసుకుని క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని డాక్టర్లను సూచించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని చట్టవ్యవస్థపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. "పోలీసుల వాహనాల్లో డీజిల్ కూడా లేక, వాహనాలను తోసుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని ఇది పాలనలో వైఫల్యానికి నిదర్శనం అని అన్నారు,కరీంనగర్లో పట్టపగలు వేళ ఐదుగురు దుండగులు తుపాకులతో స్వేచ్ఛగా తిరుగుతుంటే,పోలీస్ యంత్రాంగం ఏమి చేస్తోంది అని ప్రశ్నించారు.ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**మీడియాపై కఠిన చర్యలు–ఇదేనా పోలీసింగ్?"**

మా కార్పొరేటర్లపై కేసులు నమోదు చేయడం, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే ఫోన్ చేసి బెదిరించడం ,ఒక రీట్వీట్ చేస్తే 20 రోజులు జైలుకు పంపడం,ఇదేనా పోలీసింగ్?" అంటూ ప్రభుత్వ విధానాలపై కేటీఆర్ మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థత కారణంగా రాష్ట్రంలో శాంతిభద్రతలు దెబ్బతిన్నాయని కేటీఆర్ ఆరోపించారు.

**తెలంగాణ పరిస్థితి బీహార్ స్థాయికి చేరుకుంటోంది"**

"తెలంగాణ పరిస్థితి ఇప్పుడు బీహార్ స్థాయికి చేరుకుంటోంది" అంటూ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.ఒకప్పుడు శాంతిభద్రతల విషయంలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ,ఇప్పుడు నేరాలు పెరుగుతున్న రాష్ట్రంగా మారిందని ఆయన విమర్శించారు. పట్టపగలు దుండగులు తుపాకులతో తిరగడం, వ్యాపార కేంద్రాలపై దాడులు జరగడం ప్రజల్లో భయాందోళనలు పెంచుతున్నాయని పేర్కొన్నారు. రాజకీయంగా వేడెక్కిన దోపిడీ ఘటన ఈ ఘటన కేవలం దోపిడీ కేసుగానే కాకుండా,రాజకీయ ఆరోపణలు,ప్రత్యారోపణలకు వేదికగా మారింది.ఒకవైపు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తుండగా మరోవైపు నేతల విమర్శలతో రాష్ట్ర రాజకీయాల్లో ఉద్రిక్తత నెలకొంది.